




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 249 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 16 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 249 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 16 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు
# ఆమోదం తెలిపాం

- ఏపీలో పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు
- రూ.33 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- పరిశ్రమల ఆకర్షణే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 6వ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు రూ. 33 వేల కోట్లకు పైగా విలువైన 19 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడులు ప్రధానంగా ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రానున్నాయి. వీటి ద్వారా సుమారు 35 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కుతాయని అంచనా. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి ఆకర్షించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తున్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. గడచిన 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఆరుసార్లు సమావేశమై, మొత్తం 76 ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులు రానుండగా, 4,50,934 మందికి ఉపాధి లభించనుంది. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా పూర్తిచేశాయి.

**6వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :**

6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

**ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్:**

1) డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా – రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు

2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా – రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు

3) పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా – రూ.1,286 కోట్ల పెట్టుబడులు, 1,200 ఉద్యోగాలు

4) బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ.2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు

5) జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

**టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్:**

6) రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా – రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు

7) మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా – రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు

8) ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా – రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు

**ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్:**

9) వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా –

వివరాలు 2లో..

## ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసితో పనిచేయాలి

- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో నారా లోకేశ్ ప్రసంగం
- 11 నెలల ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని కర్తవ్యబోధ



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ప్రభుత్వం గత 11 నెలల్లో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అధికారంలో ఉన్నప్పటికీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసితో పనిచేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గుంతకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "బాబు సూపర్–6', 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ'లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం," అని తెలిపారు. 11 నెలల ప్రజా ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛన్‌ను రూ.4 వేలకు, వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచామని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పింఛన్ ఇవ్వడం లేదని గుర్తుచేశారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, ఉచిత గ్యాస్ పథకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, జూన్ మాసంలో 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ' పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. పాఠశాలలను మూసివేస్తున్నారంటూ వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని లోకేశ్

వివరాలు 2లో..

## సజ్జల భార్గవ్‌రెడ్డికి సుప్రీంకోర్టులో నిరాశ

- ఎస్సీ, ఎస్టీ కేసు.. భార్గవ్‌రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు
- ట్రయల్ కోర్టుకే వెళ్లమన్న సుప్రీం
- సీనియర్ న్యాయవాది వాదనల కోసం విచారణ వాయిదా



**పెన్ పవర్ డెస్క్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల భార్గవ్‌రె డ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. తన పై నమోదైన ఎస్సీ,

వివరాలు 2లో..

## డిప్యూటీ సీఎం పవన్‌ను తిరంగా ర్యాలీకి రావాలని పురందేశ్వరి పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**ఆపరేషన్ సిందూర్, భారత జవాన్లకు సంఘీ భావంగా దేశవ్యాప్తంగా బీజేపీ తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంతో విజయవాడలోనూ తిరంగా ర్యాలీ నిర్వహించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిర్ణయించారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్, ముంబైలలో ఈడీ సోదాలు...
# రూ. 32 కోట్ల ఆస్తుల స్వాధీనం

- ముంబై వసాయి విరార్ కార్పొరేషన్ (వీవీఎంసీ) స్కామ్‌పై ఈడీ దర్యాప్తు వేగవంతం
- ముంబై, హైదరాబాద్ సహా 13 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు
- రూ.9.04 కోట్ల నగదు, రూ.23.25 కోట్ల విలువైన బంగారం, వజ్రాలు స్వాధీనం

వివరాలు 2లో..




## మోదీ, నితీశ్... చాతనైతే నన్ను ఆపండి

- బీహార్ లో రాహుల్ గాంధీ పర్యటన
- దర్భంగాలో కాంగ్రెస్ అగ్రనేతను అడ్డుకున్న పోలీసులు
- విద్యార్థులతో మాట్లాడడం ఎప్పటి నుంచి నేరంగా మారిందన్న రాహుల్



**పెన్ పవర్ డెస్క్:**బీహార్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, సీఎం నితీశ్ కుమార్ లపై ధ్వజమెత్తారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌లో విద్యార్థులతో 'శిక్షా న్యాయ్ సంవాద్'

వివరాలు 2లో..

## పాకిస్థాన్‌తో చర్చలు కేవలం ఉగ్రవాదంపైనే
### కేంద్ర మంత్రి జైశంకర్ స్పష్టీకరణ

- పాకిస్థాన్‌తో చర్చలు కేవలం ఉగ్రవాదంపైనే ఉంటాయని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ
- ఆపరేషన్ సిందూర్ ద్వారా కీలక లక్ష్యాలను భారత్ సాధించిందని వెల్లడి
- పహల్గామ్ దాడి తర్వాత భారత్‌కు విస్తృత అంతర్జాతీయ మద్దతు లభించిందన్న జైశంకర్
- పాక్ అణుకేంద్రాలను అంతర్జాతీయ పర్యవేక్షణకు అప్పగించాలన్న రాజ్‌నాథ్ సింగ్



**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్‌తో భవిష్యత్తులో ఎలాంటి చర్చలు జరిగినా అవి కేవలం ఉగ్రవాదానికి సంబంధించిన అంశాలపైనే ఉంటాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గురువారం స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాద మౌలిక సదుపాయాలను విజయవంతంగా ధ్వంసం చేశామని, నిర్దేశించుకున్న లక్ష్యాలను భారత్ సాధించిందని ఆయన నొక్కిచెప్పారు. ఢిల్లీలో హోండురాస్ రాయబార కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్‌తో చర్చలు ఉగ్రవాదంపైనే ఉంటాయని ప్రధానమంత్రి చాలా స్పష్టంగా చెప్పారని నేను భావిస్తున్నాను. పాకిస్థాన్ అప్పగించాల్సిన ఉగ్రవాదుల జాబితా ఉంది, వారు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మూసివేయాలి. వారికేం చేయాలో తెలుసు. ఉగ్రవాదంపై ఏం చేయాలో వారితో చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అవే ఆచరణ సాధ్యమైన చర్చలు" అని జైశంకర్ తెలిపారు.

వివరాలు 2లో..

## భూ రికార్డుల ప్రక్షాళనకు కేంద్రం బృహత్ ప్రణాళిక... టెక్నాలజీతో సమగ్ర సర్వే
### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



- భూ వివాదాల పరిష్కారానికి కేంద్రం కొత్త సర్వే
- టెక్నాలజీతో సమగ్ర భూ సర్వే, రీసర్వే
- మొదటి దశకు రూ.3000 కోట్లు, రెండేళ్లలో పూర్తి
- ఆధార్‌తో భూ రికార్డుల అనుసంధానం తప్పనిసరి
- గుంటూరులో కేంద్ర మంత్రి పెమ్మసాని ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:**దేశంలో భూ రికార్డుల నిర్వహణలో నెలకొన్న లోపాలను సరిదిద్ది, వివాదాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగా, కేంద్ర సమన్వయంతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల

వివరాలు 2లో..

## యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ప్రపంచ సుందరీమణులు



- అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి హాజరు
- ప్రపంచ సుందరి పోటీదారుల పర్యటనతో కట్టుదిట్టమైన భద్రత
- పోచంపల్లిని సందర్శించిన 25 ఆఫ్రికా దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు

**పెన్ పవర్ డెస్క్:**భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారిని గురువారం సాయంత్రం మిస్ వరల్డ్ పోటీదారులు దర్శించుకున్నారు. ఆలయ అతిథి గృహం నుంచి ప్రత్యేక బ్యాటరీ వాహనాల్లో కొండపైకి చేరుకున్న ఈ సుందరీమణులు, అఖండ దీపారాధన మండపంలో జరిగిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి,

వివరాలు 2లో..

## పీఓకేను అప్పగించకుంటే మరిన్ని యుద్ధాలు తప్పవు

- పీవోకేను భారత్‌లో విలీనం చేయాలని కేంద్రమంత్రి రాందాస్ డిమాండ్
- ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం పాక్‌కు గుణపాఠం చెప్పిందని ప్రశంస
- వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి
- కాశ్మీర్ అంశంలో మూడో వ్యక్తి జోక్యం అనవసరమని స్పష్టీకరణ

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:**పీఓకే అంశంపై కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అథవాలే కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేను భారత్‌లో విలీనం చేయాల్సిందేనని, ఒకవేళ పాకిస్థాన్ అందుకు అంగీకరించని పక్షంలో దానిని స్వాధీనం చేసుకునేందుకు మరిన్ని యుద్ధాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ను ప్రశంసించిన అథవాలే, ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఆర్మీకి తగిన రీతిలో బుద్ధి చెప్పిందని అన్నారు. "పాకిస్థాన్ ను భారత్ గట్టిగా దెబ్బతీసింది. కాల్పుల విరమణ అనేది కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. మన సైన్యం దాయాది దేశానికి సరైన గుణపాఠం నేర్పింది.

## ఎడిటర్ వ్యూ

# ఆపరేషన్ ఆంధ్ర

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.

**ఏడాది పూర్తయిన సందర్భంగా...**

ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికిపైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్ ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు.

**మహిళల కోసం..**

మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు.

**ఎన్నికలు ఎప్పుడొచ్చినా...**

మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పాక్ – భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడంతో మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని కూడా చంద్రబాబు అనుమానిస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లేదా 2028 లో వచ్చినా ప్రజల్లో అసంతృప్తి లేకుండా అన్ని రకాలుగా గ్రౌండ్ ను చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారు. ఈ సారి కూటమితోనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటునట్లే కనపడుతుంది. ఇలా చంద్రబాబు జగన్ పాదయాత్ర చేసినా తన పథకాలతో జనాన్ని తన వైపునకు తిప్పుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించి ఈ మేరకు ముందుకు వెళుతున్నారు.

# రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం

- మొదటి పేజీ తరువాయి

రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు

10) అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా – రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు

**ఎనర్జీ డిపార్ట్‌మెంట్:**

11) నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా – రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు

12) దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు

13) ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా – రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు

14) బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు

**టూరిజం డిపార్ట్‌మెంట్:**

15) బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి – రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు

16) స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి – రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు

17) వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం – రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు

**ఐటీ డిపార్ట్‌మెంట్:**

18) డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా – రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు

19) సెన్స్‌రెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా – రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు

# డిప్యూటీ సీఎం పవన్‌ను తిరంగా ర్యాలీకి రావాలని పురందేశ్వరి పిలుపు

- మొదటి పేజీ తరువాయి

(శుక్రవారం) ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ జరగనుంది. ఈ క్రమంలో తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కూటమి నేతలను పురందేశ్వరి ఆహ్వానించారు. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఆమె ఫోన్ చేసి, ర్యాలీలో పాల్గొనాలని కోరారు. దీంతో పురందేశ్వరి పిలుపు మేరకు జనసేనాని ఈ ర్యాలీలో పాల్గొంటానని చెప్పారు. ఇక, ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు కూడా పాల్గొంటారని పురందేశ్వరి వెల్లడించారు.

# పాకిస్థాన్‌తో చర్చలు కేవలం ఉగ్రవాదంపైనే

- మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది అమాయక పౌరుల మృతికి కారణమైన దారుణమైన ఉగ్రదాడి తర్వాత భారత్‌కు అంతర్జాతీయంగా విస్తృత మద్దతు లభించిందని ఆయన గుర్తుచేశారు. ఈ దాడికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా (ఎల్ఈటీ) అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించింది. “చాలా మంది మంత్రులు, నాయకులు ప్రధానమంత్రికి ఫోన్ చేశారు, నాకు కూడా పలువురు మంత్రులు ఫోన్ చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిని బాధ్యులను చేయాలని భద్రతా మండలి తీర్మానం స్పష్టంగా పేర్కొంది. మే 7వ తేదీ ఉదయం, ఆపరేషన్ సిందూర్ ద్వారా తీసుకున్న చర్యలతో మేము వారిని బాధ్యులను చేశాం” అని జైశంకర్ వివరించారు.

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు**

అంతకుముందు శ్రీనగర్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, దేశంలో ఎలాంటి ఉగ్రదాడి జరగనంత వరకే ప్రస్తుత కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ గౌరవిస్తుందని స్పష్టం చేశారు. పాకిస్థాన్ అణుకేంద్రాలను అంతర్జాతీయ పర్యవేక్షక సంస్థ ఆధీనంలోకి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీనగర్‌లోని బాదామీ బాగ్ కంటోన్మెంట్‌లోని ఆర్మీ 15వ కోర్ ప్రధాన కార్యాలయంలో సైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ, “ఆపరేషన్ సిందూర్ నిస్సందేహంగా భారత్ చేపట్టిన అతిపెద్ద ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్. వారు మా తలపై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, మేము వారి ఛాతీపై దెబ్బకొట్టి పెద్ద గాయం చేశాం” అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# సజ్జల భార్గవ్‌రెడ్డికి సుప్రీంకోర్టులో నిరాశ

- మొదటి పేజీ తరువాయి

ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టం కేసుకు సంబంధించి మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం తక్షణమే ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. సీనియర్ న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. సజ్జల భార్గవ్‌రెడ్డి తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుకు సంబంధించి మధ్యంతర బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. అయితే, భార్గవ్‌రెడ్డి తరపున సీనియర్ న్యాయవాదులు అందుబాటులో లేరని, అందువల్ల కేసును వాయిదా వేయాలని ఆయన తరపు న్యాయవాది ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, సీనియర్ న్యాయవాది వాదనల నిమిత్తం కేసు విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. ఇదే సమయంలో, ఇది ఎస్సీ, ఎస్టీ కేసు కాబట్టి ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సూచించింది. గతంలో ఈ కేసు విచారణ చేపట్టాలని సజ్జల భార్గవ్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఉన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టు తలుపు తట్టారు.

# యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ప్రపంచ సుందరీమణులు

- మొదటి పేజీ తరువాయి

ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈవో) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సుందరీమణుల పర్యటన సందర్భంగా ఆక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్ దళాలు, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**పోచంపల్లిలో ఇక్కత్ కళావైభవం**

మరోవైపు, టూరిజం విలేజ్‌గా ప్రసిద్ధి చెందిన పోచంపల్లిని ఆఫ్రికా ఖండంలోని 25 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. గ్రామానికి విచ్చేసిన ఈ విదేశీ అతిథులకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇక్కత్ చీరల విశిష్టతను, వాటి తయారీ విధానాన్ని సుందరీమణులు ఆసక్తిగా పరిశీలించారు. అంతేకాకుండా, కొందరు పోటీదారులు స్వయంగా మగ్గంపై చీరలు నేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా పోచంపల్లి చేనేత కళ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది.

# పీఓకేను అప్పగించకుంటే మరిన్ని యుద్ధాలు తప్పవు

- మొదటి పేజీ తరువాయి

పాకిస్థాన్‌లో తలదాచుకున్న వంద మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఈ ఆపరేషన్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వంతో ముగించలేదు. పీవోకేను భారత్‌కు అప్పగించాలని, ఉగ్రవాద కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని పాకిస్థాన్ ముందు భారత్ స్పష్టమైన ప్రతిపాదనలు ఉంచింది” అని వివరించారు. కశ్మీర్ వివాదంలో మూడో వ్యక్తి ప్రమేయాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని అథవాలే తేల్చిచెప్పారు. “తూటాకు తూటాతోనే సమాధానం చెప్పడమనేది భారత విధానం. పీవోకే భారత్‌లో అంతర్భాగమని గతంలో పార్లమెంటు వేదికగా కూడా నేను స్పష్టం చేశాను. ఒకవేళ పాకిస్థాన్ దానిని అప్పగించకపోతే, దాన్ని తిరిగి మన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి మరిన్ని యుద్ధాలు చేయాల్సి ఉంటుంది” అని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుత సున్నితమైన పరిస్థితులను విపక్షాలు రాజకీయం చేయవద్దని కూడా అథవాలే హితవు పలికారు.

## హైదరాబాద్, ముంబైలలో ఈడీ సోదాలు...

# రూ. 32 కోట్ల ఆస్తుల స్వాధీనం

పెన్ పవర్ డెస్క్:ముంబైకి చెందిన వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ (వీవీఎంసీ) పరిధిలో వెలుగుచూసిన భారీ కుంభకోణంపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం అధికారులు కీలక ముందడుగు వేశారు. ముంబై, హైదరాబాద్ నగరాలతో పాటు మొత్తం 13 ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం, వజ్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ ప్రకటించింది. సుమారు రూ.9.04 కోట్ల నగదుతో పాటు, రూ.23.25 కోట్ల విలువ చేసే బంగారం, వజ్రాలు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆస్తుల మొత్తం విలువ రూ.32 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ముంబైలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో ఈ అక్రమాలపై పలు కేసులు నమోదయ్యాయి. వీటి ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా 2009 సంవత్సరం నుంచి అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు ఈడీ గుర్తించింది.

ఈ కుంభకోణంలో సీతారాం, అరుణ్ అనే వ్యక్తులు కీలక నిందితులుగా ఉన్నట్లు ఈడీ పేర్కొంది. కొందరు అవినీతి అధికారులతో వీరు కుమ్మక్కై, ప్రభుత్వ స్థలాల్లో కూడా చట్టవిరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి, అమాయక ప్రజలకు విక్రయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు తెలిపారు. ఈ దర్యాప్తులో భాగంగానే వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగపు డిప్యూటీ డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో కూడా ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. నిందితుల ఇళ్ల నుంచి పెద్ద ఎత్తున నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తమ ప్రకటనలో స్పష్టం చేసింది.

## భూ రికార్డుల ప్రక్షాళనకు కేంద్రం బృహత్ ప్రణాళిక... టెక్నాలజీతో సమగ్ర సర్వే

- మొదటి పేజీ తరువాయి

సర్వే, రీసర్వే చేపట్టనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని వెల్లడించారు. సరికాని, కాలం చెల్లిన భూ రికార్డుల వల్ల తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో ‘డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడ్రనైజేషన్ ప్రోగ్రామ్’ కింద సర్వే/రీసర్వేపై జరిగిన జాతీయ వర్క్‌షాప్‌లో మంత్రి పెమ్మసాని ప్రసంగించారు. ఈ కార్యక్రమం కేంద్ర ప్రాయోజిత పథకమని, పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి నడుస్తుందని తెలిపారు. డ్రోన్లు, విమానాల ద్వారా ఏరియల్ సర్వేలు చేయడం వల్ల సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే కేవలం 10 శాతం ఖర్చుతోనే సర్వే పూర్తి చేయవచ్చని ఆయన వివరించారు. కృత్రిమ మేధ , జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ , అత్యంత కచ్చితత్వంతో పనిచేసే పరికరాలను ఈ సర్వేలో వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం అమలులో రాష్ట్రాల సహకారం కీలకమని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన, ధృవీకరణలను రాష్ట్రాలు నిర్వహిస్తుండగా, కేంద్రం విధాన రూపకల్పన, నిధులు, సాంకేతిక సహకారం అందిస్తుందని వివరించారు. ఐదు దశల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనుండగా, మొదటి దశలో భాగంగా రూ.3,000 కోట్ల వ్యయంతో రెండేళ్ల వ్యవధిలో 3 లక్షల చదరపు కిలోమీటర్ల గ్రామీణ వ్యవసాయ భూముల్లో సర్వే చేపడతామని తెలిపారు. రికార్డ్ ఆఫ్ రైట్స్ తో ఆధార్ నంబర్ల అనుసంధానాన్ని పూర్తి చేయాలని రాష్ట్రాలను ఆయన కోరారు. ఈ సంస్కరణ ద్వారా భూమి యాజమాన్యాన్ని ప్రత్యేక డిజిటల్ గుర్తింపుతో ముడిపెట్టవచ్చని, తద్వారా నకిలీలను అరికట్టి, అగ్రిస్టాక్, పీఎం–కిసాన్, పంటల బీమా వంటి ప్రయోజనాలను అర్హులకు నేరుగా అందించవచ్చని సూచించారు. రీసర్వే, డిజిటలైజేషన్, కాగిత రహిత కార్యాలయాలు, కోర్టు కేసుల నిర్వహణ, ఆధార్ అనుసంధానం వంటి సంస్కరణలు సమగ్రమైన, పారదర్శకమైన భూ పరిపాలన వ్యవస్థను సృష్టిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు అనుగుణంగా రికార్డులు ఉన్నప్పుడే భూమి ఆర్థిక సామర్థ్యం పెరుగుతుందని మంత్రి పెమ్మసాని అన్నారు. దీనివల్ల బ్యాంకులు విశ్వాసంతో రుణాలు ఇవ్వగలవని, వ్యాపారవేత్తలు ధైర్యంగా పెట్టుబడులు పెట్టగలరని, రైతులు వ్యవసాయ మద్దతును పొందగలరని పేర్కొన్నారు. “వేగవంతమైన రహదారులు, స్మార్ట్ నగరాలు, సురక్షితమైన గృహాలు, స్థిరమైన వ్యవసాయం కావాలంటే, మనం భూమి నుంచే ప్రారంభించాలి” అని ఆయన వ్యాఖ్యానించారు. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడ్రనైజేషన్ ప్రోగ్రామ్ ( కింద గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, సర్వే, రీసర్వే అనే ముఖ్యమైన అంశం ఇప్పటివరకు కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే పూర్తయిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ పరిపాలనాపరంగా, సాంకేతికంగా, ప్రజా భాగస్వామ్యంతో కూడిన భారీ కసరత్తు అని అన్నారు. అనేక రాష్ట్రాలు మ్యాప్ ఆధారిత ఉపవిభజనలు చేపట్టలేదని, ప్రాదేశిక రికార్డులను అప్ డేట్ చేయలేదని, దీనివల్ల ప్రస్తుత కాడాస్ట్రల్ మ్యాప్‌లు వాడుకలో లేకుండా పోయాయని తెలిపారు. “రాజకీయ సంకల్పం, బలమైన సమన్వయం లేకపోతే సర్వేలు వేగం కోల్పోయి అసంపూర్తిగా మిగిలిపోతాయని మా అనుభవం చెబుతోంది” అని మంత్రి స్పష్టం చేశారు. ఈ జాతీయ వర్క్‌షాప్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు, నిపుణులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసితో పనిచేయాలి

- మొదటి పేజీ తరువాయి

కార్యకర్తలకు సూచించారు. “ఒక్క పాఠశాలనూ మూసివేయడం లేదు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతాం” అని ఆయన అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో చేయలేని పనులను తమ ప్రభుత్వం 11 నెలల్లోనే చేసి చూపిందని, 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చామని తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయని, అనంతపురానికి రూ.22 వేల కోట్ల భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టు, విశాఖకు టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ వస్తున్నాయని, రాబోయే ఐదేళ్లలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, జనసేన పార్టీలతో కూటమి పటిష్టంగా ఉందని, నామినేటెడ్ పదవుల విషయంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని, కార్యకర్తల త్యాగాల వల్లే చారిత్రక విజయం సాధ్యమైందని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని ఆయన పునరుద్ఘాటించారు.

# మోదీ, నితీశ్... చాతనైతే నన్ను ఆపండి

- మొదటి పేజీ తరువాయి

పేరిట తలపెట్టిన ముఖాముఖి కార్యక్ర మానికి వెళుతున్న ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల ఆటంకాలను అధిగమించి హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించిన రాహుల్ గాంధీ, బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్ వెలుపల ఈ ఘటన చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిలువరించారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయినప్పటికీ, రాహుల్ గాంధీ పట్టువీడకుండా, పోలీసుల అడ్డంకులను దాటుకుని హాస్టల్‌లోకి ప్రవేశించారు. అక్కడ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని “డబుల్ ఇంజిన్ ధోకాబాజ్ సర్కార్” (డబుల్ ఇంజిన్ మోసపూరిత ప్రభుత్వం) అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లను ఉద్దేశించి రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. “నితీశ్ జీ, మోదీ జీ, ఆపగలిగితే ఆపండి. కులగణన తుఫాను సామాజిక న్యాయం, విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతోంది,” అని ఆయన హిందీలో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. “బీహార్ పోలీసులు నన్ను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కానీ వారు నన్ను ఆపలేకపోయారు, ఎందుకంటే మీ (మైనారిటీ వర్గం) శక్తి నన్ను కాపాడుతోంది. దేశంలో కులగణన చేపట్టాలని మేము ప్రధాని మోదీకి చెప్పాం. మీ ఒత్తిడి వల్లే ప్రధాని మోదీ కులగణన ప్రకటించారు. మీ ఒత్తిడికి భయపడి ఆయన రాజ్యాంగాన్ని నుదుటిపై పెట్టుకున్నారు.




# అంతా ఆకాశారామన్నే...

## చెలరేగిపోతున్న అక్రమ రేషన్ మాఫీయా

పలు దారుల్లో బ్లాక్ మార్కెట్‌కు -పుల్లల చెరువు మండలంలో రేషన్ దందా

కాసులు కురిపిస్తున్న చౌక బియ్యం -అధికారుల కనుసన్నలలో వ్యాపారం

**పుల్లల చెరువు పెన్ పవర్ మే 15**

పుల్లల చెరువు మండలంలో రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా రేషన్ మాఫియాకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పట్టపగలే రేషన్ బియ్యం మండలం దాటిస్తున్నారు. అధికార పార్టీ నేతల అండదండలతోనే ఈ వ్యవహారం నడుస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో దీనికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసు, విజిలెన్స్, తూనికలు కొలతలు, పౌరసరఫరాలు,రవాణ శాఖల నుంచి ఒక్కో అధికారితో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు అడ్డుకోవాల్సింది పోయి రేషన్ దందా చేసేవారికి చేయూత అందిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం




మోపుతున్నా.. యర్రగొండపాలెం కేంద్రంగా వ్యాపారుల దందాకు అడ్డుకట్ట పడటం లేదు. పగలు, రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా బియ్యం రవాణా జరుగుతున్నా.. రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారన్న విమర్శలున్నాయి. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఏడాదికోసారి దాడుల పేరుతో హడావుడి చేయడం మినహా.. బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు చేపట్టడం లేదు. యర్రగొండపాలెం నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా ద్వారా ప్రతి నెలా రూ.50 లక్షల వరకు వ్యాపారం జరుగుతోందనీ విశ్వశనీయ సమాచారం.పుల్లల చెరువు మండలంలోని 19 పంచాయతీల్లో రేషన్ డిపోల నుంచి వాహనాల ద్వారా ప్రతి గ్రామానికి బియ్యం సరఫరా చేస్తున్నారు. పేదల కోసం ప్రభుత్వం పంపిస్తున్న ఈ బియ్యం చాలా మంది తినడం లేదు. కేజీకి 16 రూపాయలు నుంచీ 18 రూపాయలు చొప్పున చెల్లించి వారి నుంచి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని ఓ రహస్య ప్రదేశంలో నిల్వ చేసి మల్లపాలెం, రెంటపల్లి, మానేపల్లి, నాయుడు పాలెం,చాపమడుగు తదితర ప్రాంతాల్లోని ధాన్యం కొలుకుల రోడ్డు, యర్రగొండపాలెం మిల్లంపల్లి టోల్ ప్లాజా దగ్గర ఉన్న రైస్ గూడాం, మిల్లులకు వ్యాన్లు ఆటోల్లో తరలిస్తున్నారు. కార్డుదారుల వద్ద 16రూపాయలకు కొనుగోలు చేసిన బియ్యాన్ని మిల్లు యజమానులకు 22 కి విక్రయిస్తున్నారు. బియ్యం వ్యాపారులకు గ్రామాల్లోని చిల్లర వ్యాపారులు సహకారం అందిస్తున్నారు. పుల్లల చెరువు మండలంలో రేషను బియ్యాన్ని కూటమి నాయకుల అండండలతో చౌకగా కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.ఇదేంది అని ప్రశ్నించిన వారికీ అంతా ఆకాశరామన్నే అంటూ సమాధానం ఇచ్చి మీ దిక్కున్న వారికీ చెప్పుకోండి అంటూ దురుచుగా వ్యహరిస్తూన్న కొనుగోలు దారులు. ఈ రేషన్ మాఫియా పై సంబధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# అభివృద్ధికి నోచుకోని "ఆర్టీసీ డిపో"



### అవస్థలు పడుతున్న ప్రయాణికులు పట్టించుకోని అధికారులు

**పొదిలి, పెన్ పవర్, మే 15**

'అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్న'సామెత పొదిలి ఆర్టీసీ డిపోకు సరిగ్గా సరిపోతుంది ఎందుకంటే జిల్లాకు నడికూడలి ప్రాంతమైన పొదిలి పట్టణం గుండా నిత్యం ఇతర ప్రాంతాలకు వాహనాల రద్దీ ఉంటుంది అలాగే పొదిలి ప్రాంతం నుండే ప్రజల ప్రయాణాలు కూడా మన రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా అధికంగా ఉంటాయి అయినప్పటికీ పొదిలి లోని ఆర్టీసీ డిపో అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంగా మారింది రాష్ట్రం లో ఆర్టీసీ డిపోలు అభివృద్ధి చెందుతుండగా, ఇక్కడి డిపో మాత్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోవటం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం డిపో ప్రాంతంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు జిల్లాకు నడికూడలి ప్రాంతమైన పొదిలి పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో కనీసం ఫ్యాన్లు కూడా తిరగడం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు వేసవికాలంలో కూడా ఫ్యాన్ల పరిస్థితి ఈ విధంగా ఉందంటే, ఇక్కడి ఆర్టీసీ అధికారులకు ప్రయాణికులపై ఏమాత్రం శ్రద్ధ శక్తులు ఉన్నాయో ఇట్టే తెలిసిపోతుందని పలువురు ఈసడించుకుంటున్నారు బస్ స్టేషన్ లో ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీటి సౌకర్యం ఉందని , లేకుంటే ప్రయాణికులకు తాగునీటి కష్టాలు కూడా తప్పేవి కావని పలువురు వ్యంగంగా విమర్శిస్తున్నారు బస్ స్టేషన్ లో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ, ఆర్టీసీ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ప్రయాణికుల నుండి బలంగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నత అధికారులు స్పందించి, పొదిలి ఆర్టీసీ డిపో అభివృద్ధికి గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# సరైన ధ్రువపత్రాలతో కొత్త రేషన్ కార్డుకొరకు దరఖాస్తులు చేసుకోవాలి

రేషన్ కార్డులో చేర్పులు ,మార్పులు ,తొలగింపులు, కార్డు విభజన, చిరునామా విభజన కొరకు అవకాశం కల్పించిన ప్రభుత్వం -కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి.



**కొమరోలు పెన్ పవర్ మే 15.**

అర్హులైన లబ్ధిదారులు కొత్త రేషన్ కార్డు పొందుటకు ,పాత రేషన్ కార్డులో చేర్పులు, మార్పులు, తొలగింపులు ,కార్డు విభజన, చిరునామా మార్పు లు తదితరు వాటి కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డు పొందుటకు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పాత రేషన్ కార్డులో తమ పిల్లల పేర్లు జత చేయుటకు పిల్లల ఆధార్ కార్డులు పిల్లల పుట్టిన తేదీ ధ్రువపత్రాలు,తల్లిదండ్రుల ఆధార కార్డులు, అప్పటి వరకు అమల్లో ఉన్న రేషన్ కార్డు జిరాక్స్ కాపీని దరఖాస్తుకు జత చేయాలని ఆమె సూచించారు.

కుటుంబానికి కొత్తగా వచ్చిన కోడలు పేరు జత చేయుటకు మ్యారేజ్ సర్టిఫికెట్, మ్యారేజ్ ఫోటో ,పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు ఆధార్ కార్డులు, పాత రేషన్ కార్డు జిరాక్స్ కాపీ దరఖాస్తుకు జతచేసి అందజేయాలని ఆమె తెలిపారు. రేషన్ కార్డులోని పేర్లు తొలగింపు కొరకు, చనిపోయిన వ్యక్తి డెత్ సర్టిఫికెట్ ,చనిపోయిన వ్యక్తి ఆధార్ కార్డు, కుటుంబంలోని సభ్యుల ఆధార్ కార్డులు ,పాత రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేయాలని కోరారు .కొత్త రేషన్ కార్డు కోసం కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, కుటుంబ సభ్యుల గ్రూప్ ఫోటో ,దరఖాస్తుకు జత చేయాలన్నారు. కార్డు విభజన కొరకు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు ,పాత రేషన్ కార్డు జిరాక్స్ కాపీని దరఖాస్తులు జత చేసి సమర్పించాలన్నారు. చిరునామా మార్పు కొరకు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జతచేసి సంబంధిత అధికారికి సమర్పించాలని తాసిల్దార్ భాగ్యలక్ష్మి మండలంలోని లబ్ధిదారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ పరామర్శ

# అండగా ఉంటానని భరోసా







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ మే 15**

ఇటీవల ఒంగోలులో దారుణహత్యకు గురైన టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. గురువారం ఉదయం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని వీరయ్య చౌదరి నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్.. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరయ్య



చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి



నాగేశ్వరరావు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య నారాయణ, ఏపి లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజన్సీ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్.రియాజ్, జిల్లా టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రియాజ్‌కు పలువురి శుభాకాంక్షలు



**పొదిలి, పెన్ పవర్, మే 15**

రాష్ట్ర లైవ్ స్టాక్ ఏజెన్సీ చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ కు పలువురు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు గురువారం నాడు ఒంగోలులో ఉన్న రియాజ్ ను పలువురు పొదిలికి చెందిన నాయకులు కలసి , పుష్పగుచ్ఛం అందజేసి తమ అభినందనలు తెలియజేశారు రియాజ్ ను కలసి అభినందించిన వారిలో జనసేన పార్టీ న్యాయ విభాగపు నాయకులు వరి కు టి నాగరాజు, ఆర్టీసీ సంఘ నాయకులు ఎం షరీఫ్, మైనార్టీ నాయకులు ముల్లా జిందా బాషా, ముల్లా మన్సూర్, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

## పచ్చరొట్ట విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్లు

**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 15**

50 శాతం రాయితీ పై పచ్చరొట్ట విత్తనాలు జనుము, జీలుగా మరియు పిల్లి పెసర విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని ఏఓ ఎం హేమంత్ భరత్ కుమార్ తెలిపారు. కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జీలుగ పూర్తి ధర:12,300. సబ్సిడీ:6,150 జనములు( ధర క్వింటాలలో) పూర్తి ధర:10,900 సబ్సిడీ:5,450 పిల్లి పెసర ( ధర క్వింటాలలో) పూర్తి ధర:18,000 సబ్సిడీ: 9,000. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్, దరఖాస్తు పత్రం మరియు మొబైల్ ఫోన్ తీసుకొని సంబంధిత రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోని నగదు చెల్లించాలని తెలియజేశారు.

## రియాజ్‌ను కలసిన వెలుగోలు కాశీ




**పొదిలి, పెన్ పవర్, మే 15**

రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ జనసేన నాయకులు వెలుగోలు కాశీ విశ్వనాథ్ కలిశారు గురువారం నాడు ఒంగోలులోని రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలసిన కాశి విశ్వనాథ్ రియాజ్ ను శాలువా తో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## సందిరెడ్డి జగదీష్ కు వివాహ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**పామూరు, పెన్ పవర్, మే15.**

మండలం మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు సంది రెడ్డి శంకర్, పద్మ దంపతుల కుమారుడు చిరంజీవి జగదీష్, మడికొండ కాజీపేట వాస్తవ్యులు వెలుదండి వీరాస్వామి, శోభారాణి దంపతుల కుమార్తె మేఘనల వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వరుడు జగదీష్ కు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టమనాయుని పల్లె టిడిపి నాయకులు రాయవరపు మాల్యాద్రి చౌదరి, మాజీ ఎంపీటీసీ ఝాన్సీ, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, పచ్చావా బాబు, తెలజాల ప్రసాద్ యాదవ్, ఉప్పుగండ్ల లింకన్, నర్ర మారెళ్ళ టిడిపి నాయకులు బిల్డర్ గుంటుపల్లి నాగేశ్వరరావు, గోగినేని వెంకటేశ్వర్లు, మేడసాని వెంకటేశ్వర్లు (సర్పంచ్), మహంకాళి ప్రకాష్ రావు, మహంకాళి మల్లికార్జున,బింగి నారాయణ, దుగ్గినేని వెంకట నరసయ్య, పెనుబాకుల ప్రసాద్ ,సంధి రెడ్డి వారి కుటుంబ సభ్యులు, మేడసాని వారి కుటుంబ సభ్యులు, రాయవరపు వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వరుడు జగదీష్ ను అక్షంతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



# ఫ్లోరోసిస్ బాధితులకు అండగా ఉంటాం

### జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ అనిల్ కుమార్





**పొదిలి, పెన్ పవర్, మే 15**

ఫ్లోరోసిస్ బాధితులకు వైద్య ఆరోగ్యశాఖ తరపున అండగా ఉంటామని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ వేము అనిల్ కుమార్ చెప్పారు పొదిలి నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలో గతంలో ఫ్లోరోసిస్ బాధితులకు రీ హ్యాబిటేషన్ పరికరాలను అందజేశారు గురువారం నాడు డాక్టర్ అనిల్ కుమార్ రాజుపాలెం గ్రామాన్ని సందర్శించి, ఫ్లోరోసిస్ బాధితులకు అందజేసిన పరికరాల ను పరిశీలించారు అలాగే ఫ్లోరోసిస్ బాధితులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా హెల్త్ ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు హెల్త్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు ఫ్లోరోసిస్ బాధితులకు విటమిన్ సి మరియు విటమిన్ టాబ్లెట్లను పంపిణీ చేశారు ఫ్లోరోసిస్ బాధితులు పాటించవలసిన ఆహార నియమాల గురించి డాక్టర్ అనిల్ కుమార్ వారికి అర్థమయ్యే రీతిలో వివరించారు ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం సుగుణ కుమార్, అర్బన్ పి హెచ్ సి డాక్టర్ శరత్ చంద్ర, వైద్య ఆరోగ్యశాఖ కు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల

**పీసీపల్లి పెన్ పవర్ మే 15**



అన్నదాత సుఖీభవ పథకానికి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదలైనట్లు ఏఓ కె ప్రకాశ్ రావు గురువారం తెలిపారు. సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 14,000 కేంద్ర ప్రభుత్వం 6,000 చొప్పున మొత్తం 20,000 రూపాయలు సాగు ఖర్చుల కొరకు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రంలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ 20.5.25 వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవ కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. అన్నదాత సుఖీభవ స్కీము నందు ఒక సంస్థకు సంబంధించిన భూములు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు (జిల్లా పరిషత్ చైర్మన్, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ మొదలైన వారు) ఉద్యోగస్తులు, రిటైర్ అయిన ఉద్యోగస్తులు, ( పదివేలపైన పెన్షన్ తీసుకునేవారు (4 వ తరగతి ఉద్యోగస్తులు తప్ప) ఆదాయపన్ను చెల్లించువారు, రిజిస్టర్ చేసుకుని ప్రాక్టీస్ చేస్తున్న వారు( వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్స్, ఆర్కిటెక్స్), నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ ( హౌస్ సైట్స్) గా కన్వర్ట్ అయిన రైతుల భూములు (ఒకవేళ రెవెన్యూ రికార్డులో అప్డేట్ అయినా కాకపోయినా) ఈ అన్నదాత సుఖీభవ స్కీమ్ కు అనర్హులని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్ లో సాగు భూమి ఉన్న ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకానికి అరులు అవుతారని ఆయన అన్నారు. ఈ డేటా వెరిఫికేషన్ గ్రామస్థాయిలో వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ డేటా వెరిఫికేషన్ తర్వాత పోర్టల్ లో డేటా రీ వాల్యు డేట్ అవుతుంది. ఫైనల్ లిస్ట్ మరల గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులకు వస్తుంది .వారు ఫేషియల్ ఈ -కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అరులవుతారు. కావున ప్రతి రైతు తమ ఆధార్ మరియు భూమి వివరాలతో మీ పరిధిలోని రైతు సేవ కేంద్రం సహాయకులను కలిసి వివరాలను పరిశీలించుకోవాలని తెలియజేశారు.

# పగలు ప్రచండ భానుడి ప్రతాపం

### సాయంత్రానికి భీకరమైన ఉరుములు మెరుపులు -ఒకమోస్తర్ వర్షం



**గిద్దలూరు పెన్ పవర్ మే 15**

గిద్దలూరు ,పరిసర ప్రాంతాల్లో బుధవారం రాత్రి భీకరమైన ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో ఒకమోస్తర్ వర్షంకురిసింది. ఈవర్షం తో వాతావరణం ఒకింత చల్లబడుతుందని ఆశిస్తే ఆశాభంగమే అవుతుంది. తెల్లారితే మనుషులు ఉక్కపోత తో ఉక్కిరిబిక్కిరి కావసిందే. వాతావరణం ప్రకృతికి భిన్నంగా ఉంది , ప్రస్తుతం వర్షం ఎక్కడ పడితే అక్కడ పడుతోంది, ఇదిలావుండగా పగలంతా ప్రచండ భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడు ,గాలికుడావీచని దుస్థితి , వీధులు నిర్మానుషంగా ఉంటాయి. ఇక ప్రొద్దు ఏటావాళుతుందంటే ఆకాశం మబ్బులు చేసి భారీ ఈదురుగాలులతో , భీకరమైన ఉరుములు కళ్ళు బైర్లు కమ్మేవిధంగా మెర్పులువాస్తాయి, తీరా చూస్తే ఒకమోస్తర్ వర్షంతో వారుణదేవుడు చల్లపడిపోతాడు, బుధవారం రాత్రి ఆదేజరిగింది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం. పగలంతా ఎండవేడిమికి కాలివున్న నేల పై నాలుగు చినుకులు రాలడం తో రాత్రికి వేడిమి వేదజల్లుతూ ఉక్క పోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈవర్షం మండలంలోని సంజీవరాయునిపేట ధోడ్డం పల్లి , ముండ్లపాడు గ్రామాల్లో ఒకమోస్తరు వర్షం కురిసింది.

# కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ విరాళం పంపిణి

**గిద్దలూరు పెన్ పవర్ మే 15**



గిద్దలూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. గిద్దలూరు మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల,వెంకటాపురంలో ఉపాధ్యాయుని గా పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించిన పాలుగుళ్ళ కిరణ్ కుమార్ రెడ్డి యొక్క కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ విరాళం రూ 200000/- రూపాయలను సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేసి స్వర్గీయ కిరణ్ కుమార్ రెడ్డి తో వారికున్న అనుబంధాన్ని స్మరించుకొన్నారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి సంఘ పరమైన కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొని సంఘ అభివృద్ధికి కృషి చేశారన్నారు. వీరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థికపరమైన విషయాలకు తమ యూనియన్ ద్వారా సహాయ , సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారారణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,గౌరవాక్షులు రమణారెడ్డి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి , సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పులి వారి ఓణీల ఫంక్షన్ వేడుకలలో నాయకులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 15**

చంద్రశేఖరపురం మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన పులి వరలక్ష్మి రామచంద్రారెడ్డి ల పుత్రిక జస్విత రెడ్డి, అమరావతి చంద్రశేఖర్ రెడ్డిల పుత్రిక లక్ష్మీ నర్మదా రెడ్డి, శివకుమారి మాల్యాద్రి రెడ్డిల పుత్రిక లిఖిత రెడ్డి లకు ఓణీల ఫంక్షన్ ను బుధవారం రాత్రి ముండ్లపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, రాష్ట్ర నాయకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి, వైయస్సార్ సిపి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, దుగ్గి రెడ్డి జయ రెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, డబల్ రెడ్డి, శివారెడ్డి, వాడా లక్ష్మిరెడ్డి, మితికేలా గురవయ్య, సిహెచ్ రాధాకృష్ణారెడ్డి, సిద్దు వెంకట్ రెడ్డి బైరెడ్డి తిరుపతిరెడ్డి, డాక్టర్ షేక్ గౌస్, ఎస్ ప్రకాష్ రెడ్డి, దుగ్గిరెడ్డి రమణారెడ్డి, అంబాల శేఖర్ రెడ్డి, దుద్దుకూరు శ్రీనివాసులు, మన్నేపల్లి పెద్దన్న, టైగర్, తోట అశోక్, యంబడి ప్రవీణ్ కుమార్, అంబాల సుబ్బారెడ్డి, ఓకే రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ పెరుగు మురళికృష్ణ, పొలం రెడ్డి మాలకొండ రెడ్డి, ఒమేగా రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, తమ్మినేని పనింద్ర రెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, టిడిపి నాయకులు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయళ్ళ నారాయణరెడ్డి, మారెళ్ళ రవికుమార్, బొబ్బూరి రమేష్, షేక్ రజ్జబ్ భాష, తదితరులు పాల్గొని చిన్నారులు జస్వితారెడ్డి, లక్ష్మీ నర్మదా రెడ్డి, లిఖిత రెడ్డి లను ఆశీర్వదించారు.

## చెల్లని చెక్కు కేసులో లక్ష పరిహారం సంవత్సరం జైలు శిక్ష

**గిద్దలూరు పెన్ పవర్ మే 15**

చెల్లని చెక్కు కేసులో ఒక లక్ష రూపాయల పరిహారం , ఒక సంవత్సరం జైలు శిక్ష ను గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫ స్టు క్లాస్ న్యాయమూర్తి విధించారు. జె.పంగులూరు మండలంనకు చెందిన ఎన్ .ఎన్. స్మార్ట్ టెక్నాలజీస్ ప్రోపయిటర్ నాలి. నాగార్జున, కంభం లోని బెస్తవీధికి చెందిన సొరకొండ. శ్రీనివాసులు అను వ్యక్తి నుండి ఒక లక్ష రూపాయలు అప్పుగా తీసుకొని , అప్పును తిరిగి చెల్లించేందుకుగాను ఒక లక్ష రూపాయలుకు చెక్కు ఇచ్చారు. సదరు సొరకొండ శ్రీనివాసులు చెక్కును నగదు రూపముగా మార్చుకొనేందుకు బ్యాంకులో వేయగా, బ్యాంకు లో చెక్కు ఇచ్చిన వ్యక్తి నగదు లేకపోగా, చెక్ బౌన్స్ అయింది. దాంతో శ్రీనివాసులు కోర్టును ఆశ్రయించారు ఆకేసు తాలూకు విచారణ సుదీర్ఘంగా ఏడు సంవత్సరములు సాగింది. ఈమధ్య కొత్తగా విధుల్లో చేరిన గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్టుక్లాసు న్యాయమూర్తి కె.భరత్ చంద్ర గురువారంనాడు నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష , ఒక లక్ష రూపాయల పరిహారం విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు.

## ఎమ్మెల్యే ఏలూరి ఆదేశంతో

# హైవే పైప్‌లైన్ సమస్యకు పరిష్కారం

### - త్వరితగతిన చర్యలు తీసుకున్న హైవే అధికారులు

### - తిమ్మరాజుపాలెం రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 15**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో హైవే పైప్‌లైన్ సమస్యకు పరిష్కారం లభించింది. వాడరేవు - పిడుగురాళ్ల హైవే విస్తరణలో భాగంగా తిమ్మరాజుపాలెం గ్రామం వద్ద బైపాస్ రోడ్డు నిర్మాణం కొనసాగుతోంది. అయితే ఈ రహదారి, తిమ్మరాజుపాలెం ఎత్తిపోతల పథకానికి చెందిన అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్‌పై క్రాస్ అవుతున్నది. ఎత్తిపోతల పథకానికి తలెత్తిన సమస్యను తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత గోరంట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో రైతులు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకెళ్లారు. ఈ బైపాస్ రహదారి మీదుగా భారీ వాహనాలు రాకపోకలు ఉండటంతో, పైప్‌లైన్ దెబ్బతిని ఆయకట్టు బాధితమయ్యే ప్రమాదం ఉందని గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ విషయాన్ని హైవే అధికారులు, ఐడిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్పందించిన హైవే అధికారులు సమస్యాత్మక ప్రాంతంలో సుమారు 40 మీటర్ల పొడవున పాత పైపులను తొలగించి, హెవీ లోడును తట్టుకునే కొత్త పైపులతోపాటు బాక్స్ కల్వర్టును నిర్మిస్తున్నారు. ఈ మేరకు వెంటనే చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు తిమ్మరాజుపాలెం గ్రామ రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీతారామచంద్రస్వామి ఉత్సవాలకు పీఠము, గుర్రము బహుకరణ

### అందజేసిన దుగ్గా సరళ రెడ్డి, మూడి రమాదేవి





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 15**

చంద్రశేఖరపురం మండలంలోని దర్శి గుంటపేట పంచాయతీ పరిధిలోని బొంతవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవము వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా దాతల సహకారంతో భక్తులకు ప్రజలకు మూడు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను ఊరోగింపుకు బొంతవారిపల్లి గ్రామమునకు చెందిన దుగ్గా రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం సతీమణి దుగ్గా సరళ రెడ్డి స్వామివారి పీఠమును అందజేశారు అదేవిధంగా అదే గ్రామమునకు చెందిన మూడి అల్లూరయ్య జ్ఞాపకార్థం సతీమణి రమాదేవి గుర్రమును బహుకరించారు ఈ సందర్భంగా గ్రామస్తులు దాతలను అభినందించారు.

## సిబ్బంది కొరతతో సతమతమవుతున్న

# అల్లినగరం గ్రామ సచివాలయం

### గ్రామ సచివాలయంలో 11 పోస్టులు ఉండగా, పనిచేస్తున్నది ఐదు మంది మాత్రమే

**కొమరోలు పెన్ పవర్ మే 15.**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలోని గ్రామ సచివాలయంలో సగానికి పైగా పోస్టులు ఖాళీగా ఉంటున్నందువల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా డిజిటల్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు చేసుకునేందుకు లబ్ధిదారులు పడరాని పాట్లు పడుతున్నారు. అల్లినగరం గ్రామ సచివాలయంలో 11 పోస్టులు ఉండగా, వాటిల్లో సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్, ఏఎన్ఎం, మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. ఏఎన్ఎం పోస్టు సచివాలయం ప్రారంభం నుంచి కూడా ఖాళీగానే ఉంటున్నది .ఇక మహిళ పోలీస్ గా పనిచేస్తున్న సౌమ్య మెటర్నటీ లీవ్ పై వెళ్లారు. వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పద్మజ లాంగ్ లీవ్ పై వెళ్లారు .ఎనర్జీ అసిస్టెంట్ పోస్టు కూడా చాలా కాలంగా ఖాళీగా ఉంటున్నది. డిజిటల్ అసిస్టెంట్ పోస్టులో పనిచేస్తున్న సుల్తాన్ గత ఏడాది నంద్యాలకు వదిలిపెట్టడంతో ఆ పోస్టు గత ఏడాదిగా ఖాళీగా ఉంటున్నది.




తొలగింపులు, చిరునామా మార్పు తదితర వాటికి కల్పించిన తుది గడువు లోగానే దరఖాస్తులు చేసుకోవాలని లేనియెడల అవకాశం కోల్పోతామని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకోవటమే కాకుండా వాటిలో అన్ని వివరాలను కంప్యూటర్లో అప్లోడ్ చేయవలసి ఉన్నందువల్ల సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇక గ్రామ సచివాలయంలో ప్రధాన పోస్టులు ఖాళీగా ఉంటున్నందువల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లుగా వారు చెబుతున్నారు. అల్లినగరం గ్రామ సచివాలయ పరిధిలో నెలవారి పంపిణీ చేస్తున్న సామాజిక పెన్షన్ల లబ్ధిదారులు 303 మంది ఉన్నారు. వారికి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న 11మంది ఉద్యోగులు విభజించుకొని నెలవారీగా పంపిణీ చేయవలసి ఉండగా, ప్రస్తుతం పని చేస్తున్న ఐదు మంది ఉద్యోగులు 303 మంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయవలసి వస్తున్నది. దీంతో సిబ్బంది అసౌకర్యానికి ఇబ్బందులకు గురవుతున్నారు.

ఖాళీగా ఉంటున్న సర్వేయర్ పోస్టు కు కొమరోలు గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ప్రవీణ్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. అలాగే ఖాళీగా ఉంటున్న డిజిటల్ అసిస్టెంట్ పోస్టుకు రెడ్డి చర్ల గ్రామ సచివాలయంలో డి ఏ గా పనిచేస్తున్న జయసింహారెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఖాళీగా ఉంటున్న వెల్ఫేర్ అసిస్టెంట్ పోస్టుకు బ్రాహ్మణపల్లి లో వెల్ఫే రెస్టారెంట్ గా పనిచేస్తున్న నాగార్జున రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇక మిగిలిన ఏఎన్ఎం, మహిళా పోలీస్ ,ఎనర్జీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకునేందుకు సచివాలయానికి వస్తున్న లబ్ధిదారులు ,సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖాళీగా ఉంటున్న డిజిటల్ అసిస్టెంట్ పోస్టులో రెడ్డి చర్ల గ్రామ సచివాలయంలో డిఏ గా పనిచేస్తున్న జయసింహా రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినప్పటికీ రెడ్డిచెర్లలో పని భారం ఎక్కువగా ఉన్నందువల్ల ఆయన అలినగరం గ్రామ సచివాలయానికి రాలేకపోతున్నట్లుగా లబ్ధిదారులు చెబుతున్నారు .దీనితో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు తప్పనిసరి పరిస్థితులలో ఐదారు కిలోమీటర్ దూరంలో ఉన్న రెడ్డిచెర్ల గ్రామ సచివాలయానికి వెళ్ళవలసి వస్తున్నదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు గ్రామపంచాయతీ కార్యదర్శికి, ఇంకొందరు వీఆర్వోకు తమ దరఖాస్తులు అందజేస్తున్నట్లుగా సమాచారం. కొత్త రేషన్ కార్డులు మంజూరు, చేర్పులు, మార్పులు,

గ్రామ సచివాలయంలో సగానికి పైగా పోస్టులు ఖాళీగా ఉంటున్నందువల్ల ఆ పంచాయతీలోని గ్రామస్తులు నిరసన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున అల్లినగరం గ్రామ సచివాలయంలో ఖాళీగా ఉంటున్న పోస్టులను త్వరగా భర్తీ చేసి తమకు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. అల్లినగరం గ్రామ సచివాలయంలో ఖాళీగా ఉంటున్న పోస్టుల గురించి ఎంపీడీవో మస్తాన్ వలిని వివరణ కోరగా ప్రధానంగా డిజిటల్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉండటంతో ఆ పోస్టుకు రెడ్డి చర్ల గ్రామ సచివాలయంలో డి ఏ గా పనిచేస్తున్న జయసింహారెడ్డిని ఇన్చార్జిగా నియమించామని, అయితే ఆయన కూడా డీఎస్సీ పరీక్షల కొరకు ప్రిపేర్ అయ్యేందుకు సెలవు పెట్టారని తెలిపారు. దీనితో అల్లినగరం గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ పోస్టుకు అదే గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న దస్తగిరి కి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తున్నట్లుగా తెలిపారు. అలాగే ఖాళీగా ఉంటున్న వెల్ఫేర్ అసిస్టెంట్ పోస్టుకు బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించామన్నారు. ఖాళీగా ఉంటున్న సర్వే పోస్ట్ కు కొమరోలు గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్న ప్రవీణ్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించామని ఆయన తెలిపారు. అల్లినగరం గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఎంపీడీవో మస్తాన్వలి వివరించారు.

## టైలరింగ్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**75% హాజరు శాతం తప్పనిసరిగా ఉండాలి.**

**హాజరు శాతాన్ని మెరుగు పరుచుకోవాలి.**

**కొమరోలులో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపీడీవో మస్తాన్ వలి.**



**కొమరోలు పెన్ పవర్ మే 15**

ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు ,యువతులు సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి కోరారు. కొమరోలు గ్రామ సచివాలయం3 నూతన భవనంలో ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. శిక్షణ కేంద్రంలో కొమరోలు తో పాటు పరిసర గ్రామాలకు చెందిన మహిళలు యువతులు గత రెండు నెలలుగా శిక్షణ పొందుతున్నారు. .కాగా సదరు శిక్షణా కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో మస్తాన్ వలి ఆకస్మికంగా సందర్శించి శిక్షకుల హాజరు శాతాన్ని పరిశీలించారు .75% హాజరు శాతం ఉన్నవారికే మూడు మాసాల శిక్షణా అనంతరం పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ తో పాటు ఉచిత కుట్టు మిషన్ ను అందజేస్తారని ఆయన తెలిపారు. అందువల్ల శిక్షకులు హాజరు శాతాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. ఉచిత కుట్టుమిషన్ శిక్షణా తరగతులు మహిళలు, యువతులకు ఎంతగానో ఉపయోగపడగలవని, అందువల్ల మహిళలు యువతులు ఉత్సాహంగా ప్రతి రోజు శిక్షణ కేంద్రానికి వచ్చి శిక్షణ పొందాలని ఆయన కోరారు. ఆ సందర్భంగా శిక్షణ కేంద్రం ఇంచార్జి శిరీషకు, టీచర్ లక్ష్మీదేవికి ,శిక్షకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## రైతులకు 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు సరఫరా

### మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 15**

ప్రస్తుతం వ్యవసాయ శాఖ నందు రైతులకు 50 శాతం రాయితీపైన పచ్చి రొట్ట విత్తనాలైనటువంటి జనము జీలుగ, పిల్లి పెసర విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. ఈరోజు చంద్రశేఖరపురం మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలో పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేయడం వలన కలువు ఉపయోగాలను గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు వేసి పూతకు వచ్చిన వెంటనే భూమిలో కలియ దున్నిట్లయితే నేలలో సేంద్రియ కర్బన శాతం పెరగడంతో పాటు మొక్కలకు ఉపయోగపడే అనేక రకాల సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది జీవ రసాయనిక చర్యలు మెరుగుపడడం జరుగుతుందని తెలిపారు దీనివలన నేల గుల్లగా మారి నీటిని నిల్వ చేసుకునేటటువంటి సామర్థ్యం పెరిగి, నేల సారవంతం అవడంతో పాటు నేల యొక్క ఉత్పాదక శక్తి పెరుగుతుందని, నేలలో అందుబాటులో లేనటువంటి చాలా రకాల పోషకాలు అందుబాటులోకి వస్తాయి, ఎరువులు వేసినప్పుడు నేలలోని సూక్ష్మజీవుల చర్యల వలన పోషకాలు లభ్యత పెరుగుతుందని అలాగే చౌడు ఉన్నటువంటి పొలాలలో జీలుగు విత్తనాలు వేసుకున్నట్లయితే చౌడు విరుగుతుందని తెలియజేశారు.

**పచ్చిరొట్ట ఎరువుల సాగులో పాటించవలసినటువంటి మెలకువలు:**

తొలకరి జల్లుల కురవగానే పచ్చి రొట్టె పైర్లు ను సాగు చేయాలి. జనుము, జీలుగా, పిల్లి పెసర , పెసర, అలసంద వంటి పైర్లను 50%పూత,మొగ్గ దశ వరకు పెంచి భూమిలో కలియదున్నాలి. జీలుగ, జనుము తక్కువ సమయంలో ఎక్కువ రొట్ట పెడతాయి. పచ్చి రొట్టె ఎరువులు లెగ్యూమ్ జాతికి చెందినవి అందువలన ఇవి వేర్ల బుడి పెళల్లో నత్రజని ని భూమిలో స్థిరీకరిస్తాయి. ఇవి పూత దశకు రావడానికి 40 నుండి 50 రోజులు పడుతుంది. పచ్చి రొట్ట పైర్లు చల్లుకునేటప్పుడు అధిక మోతాదు విత్తనం ఉపయోగిస్తే మొక్కలు తక్కువ ఎత్తు పెరిగి, మెత్తగా ఉండి త్వరగా కుల్లడానికి అనువుగా ఉంటాయి పచ్చి రొట్టె ఎరువులు సాగు చేసేటప్పుడు నేలలో కలియ దున్నిన తర్వాత ప్రధాన పంట వేయడానికి మధ్య తగిన సమయం ఉండాలి. పచ్చి రొట్టెను కలియ దున్నడం వలన భూమిలో సేంద్రీయ పదార్థం పెరిగి సారవంతమై దిగుబడులు అధికంగా ఉంటాయి అని తెలిపారు. జీలుగులు ఎకరాకు 10 నుండి 12 వేసుకోని పూతకు వచ్చిన వెంటనే కలియ దుండినట్లయితే పది టన్నుల వరకు వచ్చి రొట్ట లభిస్తుందని తెలియజేశారు, జనములు కూడా అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చునని తెలియజేశారు, జనములు 10 కేజీల ప్యాకెట్టు పూర్తి ధర రూపాయలు 1090/- సబ్సిడీ - 545/- రైతు కట్టవలసిన ధర 545/- రూపాయలు జిలుగులు 10 కేజీల ప్యాకెట్ పూర్తి ధర 1230/- రూపాయలు సబ్సిడీ రూ. 615/- రైతు కట్టవలసిన ధర రూ. 615/- పిల్లి పెసర 8 కేజీల ప్యాకెట్ ధర పూర్తి ఖరీదు 1440/- రూ. సబ్సిడీ 720/- రైతు కట్టవలసిన ధర 720/- రూపాయలు కావలసినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి డి క్రిష్ యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, గ్రామ ఉద్యానవన సహాయకుడు అఖిల్ బాబు మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**యడ్లపాడు జెడ్పీహైస్కూల్ పరీక్షా కేంద్రం**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే15 :**

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు మండల కేంద్రంలోని యడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరీక్షా కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఘంటశాల విజయభారతి తెలిపారు. 2024-%25 విద్యాసంవత్సరంలో మార్చిలో రాసిన వార్షిక ఫలితాల్లో విఫలమైన విద్యార్థుల కోసం ఈ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 19 నుంచి 26 వరకు యడ్లపాడు మండలంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించే ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. హాల్ టికెట్లను విద్యార్థులు తాము చదివిన హైస్కూల్ హెచ్.ఎం.ల వద్ద నుంచి పొందవచ్చును. ఇంకా ఫీజు చెల్లించని విద్యార్థులు రూ.50 పెనాల్టీతో చెల్లించి హాల్ టికెట్లు తక్షణమే పొందవచ్చునని సూచించారు. మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా ఎన్నికైన పలు వార్డు అధ్యక్ష, కార్యదర్శులు లను అభినందనలు తెలిపిన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే15**

నియోజకవర్గంలోనీ తెలుగుదేశంపార్టీ సమస్థాగత ఎన్నికలలో భాగంగా పట్టణంలోని 9, 30, 36 వార్డులలో నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో వారిని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు అభినందనలు తెలియజేశారు. పార్టీ కోసం విశేష కృషి చేసిన వారిని పార్టీ లో సముచిత స్థానం కల్పించే విధంగా పార్టీ ఉంటుంది అని తెలిపారు. కూటమి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజల్లో తెలుసుకొని పోయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొనిరావాలి ప్రత్తిపాటి అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన 9వ వార్డుకు అధ్యక్షులుగా గోపిదేశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళ దాసు, 30 వ వార్డు అధ్యక్షులుగా ఖాజా పాచ, ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ అలీ, 36వ వార్డు అధ్యక్షులు గా ఈదర వెంకటరావు, ప్రధాన కార్యదర్శి గా బండారు కాశియ్య ను ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాల్వేషన్ ఆర్మీ సెంట్రల్ కోర్ ఆధ్వర్యంలో విబియస్ చర్చి పరిసర ప్రాంతాలలో తిరుగుతూ ర్యాలీ

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 15**

బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న సాల్వేషన్ ఆర్మీ చర్చ్ మేజర్ డి యోబు ఆధ్వర్యంలో సండే స్కూల్ పిల్లలు గురువారం సాయంత్రం చర్చి పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు

ఈ సందర్భంగా మేజర్ డి.యోబు మాట్లాడుతూ..విబియస్ అనేది పిల్లలకు బైబిలు, పాటలు, మరియు క్రైస్తవ అంశాల గురించి నేర్పడానికి ఒక వినోదభరితమైన మరియు విద్యా సంబంధితమైన మార్గం. ఇది పిల్లలకు వారి విశ్వాసాన్ని బలోపేతం చేయడంలో సహాయపడుతుందని రేపటితో విబిఎస్ కార్యక్రమం ముగించబడుతుందని మేజర్ డి.యోబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ డి జ్యోతి, సంఘ పెద్దలు, సండే స్కూల్ టీచర్స్ ప్రకాష్ వర్ధిని, యేసు దయమ్మ, వినోలియా, సృజన, సరిత, ఎలిజిబెత్, మమతా, స్వప్న, రిట మార్గరేట్,కోఆర్డినేటర్ సారా మార్కెట్, సింగింగ్ టీమ్ స్వరూప సండే స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం






**కందుకూరు పెన్ పవర్,మే 15**

కందుకూరు మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. కందుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఇంటూరి సుశీల అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాము మాట్లాడుతూ ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పథకం కింద ఇప్పటివరకు 14768 ఖాతాలు వచ్చినట్లు తెలిపారు. వీటిపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆన్లైన్ చేసుకున్న రైతులు ఏదైనా సమస్యలు ఉంటే ఈ నెల 22వ తేదీ లోపు సరి చేసుకోవాలన్నారు. మండలానికి 984 మట్టి నమూనాలను శాంపిల్ టార్గెట్ పెట్టినట్లు తెలిపారు. రైతులు, రైతు సేవా కేంద్రం ద్వారా గ్రామ వ్యవసాయ సహాయకుతో మట్టి నామూనాలను సేకరించాలన్నారు. రైతులు పొలాలు పంట దిగుబడి తక్కువ కావాడముతో, చీడపీడలు ఎక్కువగా ఆశించడం వంటి సమస్యలు ఉంటే వెంటనే మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మట్టి పరీక్షలు వచ్చిన తర్వాత భూమిలో ఎలాంటి లోపాలు ఉన్నాయి. ఎలాంటి ఎరువు వాడుకోవాలో తెలియజేయడం జరుగుతుందన్నారు. మండల విద్యాశాఖాధికారి కూనం సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో 18 పాఠశాలలో మోడల్ పాఠశాలలు ఎంపికైనట్లు తెలిపారు. జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభఅవుతాయని తెలిపారు. ఆ తేదీ నాటికి సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా 117 జీవోను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ఎస్ కె నాయబ్ రసూల్ మాట్లాడుతూ మండలానికి రూ.22 కోట్లతో రామతీర్థం మంచినీరు అందించేందుకు టెండర్ల దశలో ఉందన్నారు. ఈ టెండర్లు పూర్తి అయితే ప్రతి గ్రామానికి మంచినీటి సరఫరా చేస్తామన్నారు. డిటి హుసేన్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులను,



చేర్పులు, తీసివేతలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మండలంలో మూడు గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందన్నారు. రీసర్వేలో 200 ఎకరాల ఏ డబ్ల్యు ల్యాండ్స్ పై సదుస్య గురించి ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా సమస్య పరిష్కరించడం లేదని జి. మేకపాడు సర్పంచ్ గూడపాటి బ్రహ్మయ్య ప్రశ్నించారు. పరిశీలించి పనుస్యను పరిష్కరిస్తామని డిటి తెలిపారు. అదే విధంగా పలుకూరు గ్రామంలో రీసర్వేలో ఒకేరైతుకు రెండు, మూడు ఖాతా నంబర్లు వస్తున్నాయి. రైతుకి ఒకటి కంటే ఖాతాలు ఎందుకు వస్తున్నాయని ఎంపీటీసీ స్వర్ణ పున్నయ్య అడిగారు. పలుకూరు గ్రామంలో ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సు నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని డిటి తెలిపారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ సుదర్శి సుధాకర్ మాట్లాడుతూ పశుపోషకులు గడ్డి పెంచుకునేందుకు 2400 కేజీల గడ్డి విత్తనాలు పంపిణీ సిద్ధంగా ఉన్నాయన్నారు. అదే విధంగా 50శాతం సబ్సిడీ పై ఎరువుల దాణాలు



కూడా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటికే మండలంలో గోకుల షెడ్లు 17 నిర్మాణల్లో ఉన్నాయని ఎవరైనా ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వేసవిలో పశువులు దాహార్తి తీర్చుట కోసం తోట్లు నిర్మాణం కూడా జరుగుతుందన్నారు. గాలికుంటు వ్యాదికి టీకాల కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎంపీడీవో రత్నజ్యోతి మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలను ఆయా శాఖాధికారులు పరిష్కరించాలన్నారు. తిరిగి సమావేశంలో అదే సమస్య తిరిగి పెండింగ్లో ఉండకూడదు అన్నారు. అన్ని శాఖల అధికారులు దీనిని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తొట్టెంపూడి అనసూర్య, వైస్ ఎంపీపీ సుజాత,ఎంపీటీసీలు స్వర్ణ పున్నయ్య, శ్రీనివాసుల రెడ్డి, మెండా ఝాన్సీ, సర్పంచులు కుమ్మర బ్రహ్మయ్య, ఆవుల మాధవరావు, గూడపాటి బ్రహ్మయ్య, సిడిపిఓ శర్మిష్టా, సూపర్వైజర్ ప్రభావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# 24 గంటల వైద్యశాలల్లో డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి!!!

**వైద్యాధికారులతో సమావేశమైన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**







45::48

గిద్దలూరు ఏరియా వైద్యశాలలో ని సమావేశం హాల్ లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆరు మండలాల వైద్యశాఖ అధికారులతో గురువారం సమావేశమయ్యారు. అంతకు ముందు ఏరియా ఆసుపత్రిలోని ఓపి గదిని, ప్రైమరీ ఔషదాలయం, రోగుల కొరకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కంభం, గిద్దలూరు ఏరియా ఆసుపత్రుల సమస్యలపై మాట్లాడారు. ఆసుపత్రులకు వస్తున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లను వైద్యులను ఆయన ఆదేశించారు. అలానే రోగులు ఎంతవరకు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారని వైద్యులను ఆరా తీశారు. సిబ్బంది కొరత కొన్ని ఆసుపత్రులలో వైద్యుల కొరత అంశాన్ని ప్రస్తావించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెంటెడ్ లు గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచిచారు. గత పాలకులు అధికారులు గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిని మరిచి వంద పడకలగా మార్చవలసిన ఆసుపత్రిని 40 పడకల ఆసుపత్రిగా మార్చడం పై ఆందోళన వ్యక్తంచేశారు గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేవరకు విశ్రమించేది లేదని పేర్కొన్నారు. ఇప్పటికే ఆసుపత్రి ప్రాంగణంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని సిమెంట్ రోడ్లు వేయడం కాంపౌండ్ వాల్ కట్టించడం వంటివి పూర్తి చేయడం జరిగిందన్నారు. 108, 104 సర్వీసులు ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తున్నాయో రికార్డులు పరిశీలించారు. నియోజకవర్గంలో



24 గంటల పాటు తెరచి ఉండే ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గిద్దలూరు ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ ఆదాం, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసులు, గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు,ఆరు మండలాల వైద్య శాఖ అధికారులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మే 23న శ్రీ అంకమ్మ తల్లి మెగా క్రికెట్ టోర్నమెంట్




**సీతారాంపురం పెన్ పవర్-మే15**

సీతారాంపురం మండలం అయ్యవారిపల్లి లోని గౌతమ్ నగర్ లో మే 23న శ్రీ అంకమ్మ తల్లి మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానట్లు టోర్నమెంట్ నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి..59116... రెండవ బహుమతి....20116... ఉంటాయని తెలిపారు. ఈ టోర్నమెంట్ హార్డ్ టెన్నిస్ బాల్ తో నిర్వహిస్తామని ఆర్గనైజర్స్ నన్నం చెన్నకేశవులు తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనదొలచిన టీమ్స్ 1999 ఇంటర్ ఫీజు చెల్లించవలసిందిగా చెప్పారు. పేరు నమోదు చేయదలచిన వారు 7993905983....8106264904... నెంబర్లను సంప్రదించవలసిందిగా ఆర్గనైజర్స్ తెలిపారు

## రెండోసారి మండల సమావేశం వాయిదా

**కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు వెల్లడించిన ఎంపీపీ.**

**కావలి రూరల్ - పెన్ పవర్ మే 15**

కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం రెండోసారి మళ్లీ వాయిదా వేశారు. ఎంపీపీ ఆలూరి కొండమ్మ అధ్యక్షతన సమావేశం ప్రారంభం అయ్యింది. ఎంపిడిఓ శ్రీదేవి, అన్నీ శాఖల అధికారులు, హాజరయ్యారు. కానీ ఈనెల ఆరవ తేదీన మండల సర్వేసభ్య సమావేశం నిర్వహించగా ఎంపీటీసీలు హాజరుకాక కోరం లేక గురువారానికి వాయిదా వేశారు. అయితే గురువారం కూడా ఎంపీటీసీలు గైహాజరు కావడంతో రెండోవసారి సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ ఆలూరి కొండమ్మ తెలిపారు.



# దివ్యశ్రీని సన్మానించిన ఎమ్మెల్యే

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

**వేటపాలెం,పెన్ పవర్,మే 15**

వేటపాలెం మండలం పందిళ్లపల్లికి చెందిన సజ్జా దివ్యశ్రీని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అభినందించారు. పదవ తరగతి ఫలితాలలో డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంక్ సాధించిన సందర్భంగా విద్యార్థిని కలిసి సన్మానించి నగదు పారితోషకం అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ కౌతరపు జనార్ధన్, మండల అధ్యక్షులు పోతురాజు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పొదుపు సంఘాలలోని 30 వేల కుటుంబాలకు జీవనోపాధులు కల్పించడం, వారి ఆర్ధికాభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 15**

పొదుపు మహిళల జీవనోపాధుల కార్యకలాపాలు, ఆర్థికాభివృద్ధి అంశాలపై మేథో మధనం కార్యక్రమం బాపట్లలోని సాయిరామ్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో గురువారం జరిగింది. డి ఆర్ డి ఏ, మెప్మాలోని క్షేత్రస్థాయి పట్టణ, గ్రామ సంఘాల నాయకులకు మెగా వర్క్ షాప్ నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలయ్యే పథకాలు, రాయితీలపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. సీడాప్ ద్వారా నిరుద్యోగ యువతకు నిర్వహిస్తున్న శిక్షణలు, ఉద్యోగ అవకాశాలపై రూపొందించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను ప్రథమంగా నిలిపి ఏపీ గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం, అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని ఈ సందర్భంగా అధికారులు, గ్రామ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. పొదుపు మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను చేయాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. వారంతా నికర ఆదాయం సాధించేలా చైతన్య పరచాలని ఆయన సూచించారు. పేదరికం నుంచి మహిళలను బయటకు తెచ్చేందుకు వివిధ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం వెచ్చిస్తున్న రూ.కోట్ల నిధులను మహిళలకు చేరువయ్యేలా సహకరించాలన్నారు. అభివృద్ధి ఫలాలు పేద కుటుంబాలకు చేర్చాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. బాపట్ల జిల్లాలో 33 వేల 390 పొదుపు సంఘాలు ఉండగా అందులో నాలుగు లక్షల కుటుంబాలు సభ్యులుగా ఉన్నాయన్నారు. అందులో ఈ ఏడాది ముప్పై వేల కుటుంబాల జీవనస్థితిగతులను మార్చడానికి కార్యోన్ముఖులు కావాలని వారిలో స్ఫూర్తినింపారు. మహిళలను లక్షాధికారులను చేసేలా జ్ఞానోదయం చేయాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి బాపట్ల జిల్లా వేదికగా మారాలన్నారు. పశు సంపద వృద్ధితోనే పాల ఉత్పత్తి పెరుగుతుందని, తద్వారా ఆదాయ వనరులు అధికమవుతాయన్నారు. ఇందుకు అవసరమయ్యే పశు దాణ ఉత్పత్తికి ప్రభుత్వ భూమి లీజ్ కు ఇస్తామని ఆయన ప్రకటించారు. నామమాత్రం అద్దెకు భూమి కేటాయిస్తామన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూర్య ఘర్ పథకంతో ప్రకృతికి మేలు ఇస్తూనే సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గిపోయి, లాభసాటిగా విద్యుత్తు వినియోగించుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రూ.రెండు లక్షల విలువచేసే యూనిట్ ఏర్పాటుకు రూ.78,000 రాయితీని కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. తద్వారా విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గిపోయి, ఆదాయం గడించే సౌలభ్యం ఉంటుందన్నారు. 25 ఏళ్ల పాటు నిరాటంకంగా సౌర విద్యుత్తును వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే యూనిట్ ఏర్పాటు చేస్తామని, కేవలం 15 రోజుల్లోనే రాయితీ సొమ్ము మీ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందన్నారు. జిల్లాలో 60 వేల గృహాలకు సౌర విద్యుత్ యూనిట్లు స్థాపించడం లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతోందని కలెక్టర్ చెప్పారు. తద్వారా ప్రజల ఆరోగ్యం సుభిక్షంగా ఉంటుందన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో ఫుడ్ ప్రోసాసింగ్ యూనిట్లు స్థాపిస్తే మహిళల ఆర్థిక అభివృద్ధి మరింత మెరుగు పడుతుందన్నారు. వీటితో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. పి ఫోర్ విధానం అమలులో 62వేల బంగారు కుటుంబాలు జిల్లాలో ఉన్నాయన్నారు. మార్గదర్శలను గుర్తించడం, ఆ కుటుంబాలకు అనుసంధానించాల్సిన బాధ్యత ఉందన్నారు. పేదరిక నిర్మూలనలో ఎలా సహకరించాలో ప్రస్తుతం ముందుకు వచ్చిన ఒక వెయ్యి మంది మార్గదర్శకులకు సరైన మార్గం చూపాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోనే అందుబాటులో ఉన్న వనరులు, తద్వారా అభివృద్ధి చెందే అవకాశాలపై అవగాహన కల్పిస్తూ కలెక్టర్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. పేదరికంలో ఉన్న కుటుంబాలకు జీవనోపాధులు కల్పించడం, స్వయం ఉపాధి పొందుతున్న వారంతా అదనప ఆదాయం గడించేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిలో పోగయ్యే చెత్తను సక్రమంగా పర్యవేక్షించడం, ఇంటి వద్ద నుంచే తడి, పొడి చెత్తను వేరు చేయడం నేర్పాలన్నారు. కుళ్లిపోయే చెత్తను పచ్చ బుట్టలో, కుళ్ళుడు స్వభావం లేని మిగిలిన పొడి చెత్తను ఎర్రబట్టలో వేరు పరిచేలా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. బుట్టలు ఎవరికైనా లేకపోతే తక్షణమే పంపిణీ చేస్తామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి కె.శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగంగా అభివృద్ధి జరగనుందన్నారు. ఇక్కడ ఉపాధి అవకాశాలు లభించే అంశాలపై అవగాహన కల్పించారు. మీ కుటుంబాలలోని వ్యక్తుల జీవనోపాధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. రూ.ఒక లక్ష నుంచి రూ.10 లక్షల వరకు పొదుపు మహిళలకు హామీలేని రుణాలు అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. పొదుపు మహిళలకు అమలయ్యే పథకాలపై అవగాహన పొంది సభ్యులను లక్షాధికారులను చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ద్రాక్షావల్లి, సిపిడిసి ఎల్ ఎస్సీ ఆంజనేయులు, ఎల్ డి యం శివకృష్ణ, మెప్మా పిడి పి.శ్రీహరి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పర్వీన్ కుటుంబానికి అండగా ఉంటా

**పిడుగుపాటు మృతులకు ప్రభుత్వం అందించే రూ.4లక్షలతో పాటు, ఈ-శ్రమ్ పోర్టల్ లో మృతురాలి వివరాలు నమోదైనందున కేంద్రం నుంచి రావాల్సిన రూ.2లక్షల సాయం వెంటనే పర్వీన్ కుటుంబానికి అందేలా చూడాలని అధికారులకు సూచించిన ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే15 :**

యడ్లపాడు: పొలంలో కూలీపనికి వెళ్లి పిడుగుపాటుకు గురై మరణించిన షేక్ పర్వీన్ కుటుంబానికి అండగా ఉంటానని, చిన్న వయసులో తల్లిని కోల్పోయిన పిల్లల్ని చూస్తే చాలా బాధ కలిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన షేక్ పర్వీన్ బుధవారం పొలంలో కూలీపనికి వెళ్లి పిడుగుపడి మృతిచెందగా, గురువారం ఆమె మృతదేహానికి ప్రత్తిపాటి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడిన ప్రత్తిపాటి, ఆమె భర్త, పిల్లల్ని ఓదార్చి, ధైర్యం చెప్పారు. పిల్లల చదువులు కొనసాగించాలని, తల్లిలేని లోటు తెలియకుండా వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ప్రత్తిపాటి పర్వీన్ భర్తకు సూచించారు. కాయకష్టంతో బతికే పర్వీన్ కుటుంబం, ఆమె మరణంతో దిక్కుతోచని స్థితిలో పడిందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తంచేశారు. పిడుగుపడి మరణించిన వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన రూ.4లక్షల ఆర్థికసాయంతో పాటు, పర్వీన్ ఈ-శ్రమ్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసుకున్నందున, సంబంధిత అధికారులతో మాట్లాడి కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.2లక్షలు కూడా త్వరగా మంజూరయ్యేలా చూడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. మృతురాలి కుటుంబానికి తక్షణ సాయంగా మట్టిఖర్చులకోసం రూ.50వేలు అందించాలని ప్రత్తిపాటి జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లా, వెంకట కోటయ్య, గోద, మునఫ్, సద్దాం, గౌస్, కరీముల్లా, మస్తాన్ రావు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# విద్యుత్ అధికారులు దాడులు

**విజిలెన్స్ దాడులలో అనాదికారక 150సర్వీస్ గుర్తింపు..... 6,00,000/-జారిమానా**

**44బ్యాచ్ లుగా 19గ్రామాల్లో దాడులు చేసిన విజిలెన్స్**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే15**

రూరల్ పరిధిలోని 19 గ్రామములలో సి ఆర్ డి ఎ సర్కిల్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి. సుబ్రహ్మణ్యం నేతృత్వంలో గుంటూరు టౌన్ 2 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వై. ఏడుకొండలు,డీ పి ఈ- విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి హెచ్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట రూరల్ పరిధిలోని 19 గ్రామములలో 44బ్యాచ్ లుగా విద్యుత్ దాడులు నిర్వహించి అనధికారికంగా అధిక లోడు విద్యుత్ వినియోగము చేసుకుంటున్న 150సర్వీసులకు రు. 6,00,000/-, అనదికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న 4 సర్వీస్ లకు రు. 1,20,000/-మరియు విద్యుత్ కనెక్షన్ బిల్లింగ్ లలో తేడా గమనించిన 1 సర్వీస్ కు రు. 3,00,000/-అపరాధ రుసుము కింద జరిమానా విధించటం జరిగింది.విద్యుత్ చౌర్యం అనేది సామాజిక నేరం కింద పరిగణింప బడుతుంది దానికి జైలు శిక్ష కూడా ఉంటుంది రాబోవు రోజులలో ఉన్నత అధికారుల ఆదేశాలతో అనధికార విద్యుత్ వినియోగం చేసినట్లయితే కేసులు కూడా బుక్ చేస్తామని తరుచుగా దాడులు నిర్వహిస్తామని వారు చెప్పినారు. ఈ దాడులలో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ గురునాథ రావు మల్లికార్జునప్రసాద్, కె. రవి కుమార్ మరియు 11 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నట్లు, చిలకలూరిపేట డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్, చిలకలూరిపేట రూరల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. సురేష్ చెప్పినారు.



# ఘనంగా మాజీ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ వర్ధంతి వేడుకలు




**వెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 15:**

బాపట్ల పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ మూడో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి స్థానిక రైల్వే స్టేషన్ వద్ద కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విగ్రహం ని కి ప్రముఖులు పూలమాల వేసిన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో నాలుగైదు సార్లు గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు ఉన్నారు కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కౌన్సిలర్ గా వరుసగా నాలుగు సార్లు విజయం సాధించిన చేజర్ల కోటేశ్వరమ్మ తప్ప మరి ఎవరూ లేరని వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు మూడో వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న చంద్రకళ పార్కు కు వచ్చే పురప్రజల కూర్చోవడం కోసం బెంచీలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు మందపాటి ఆంధ్రయ, కళ్ళం హరినాద్ రెడ్డి, విన్నకోట సురేష్, పల్లం సరోజిని, కూచిపూడి ఝాన్సీ,కారుమూరి అంజనేష్, కూచిపూడి శ్యాంసుందర్, అల్లం గోపికృష్ణ, కాగిత దిలీప్, ఐనంపూడి శాలెం రాజ్ , అదే వంశీ, కోటికలపూడి సురేష్, ఇంటూరు వంశీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ప్రకాశం వ్యవసాయ అభివృద్ధి

### సలహా కమిటీ" విధి విధానాలు వివరణ చేసిన అధికారులు




**గిద్దలూరు పెన్ పవర్ మే 15**

వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం, మండల మరియు జిల్లాస్థాయిలో "స్వర్ణ ప్రకాశం వ్యవసాయ అభివృద్ధి సలహా కమిటీ" ఏర్పాటు చేయడంలో విధి విధానాలు తెలియజేయడం గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు,వ్యవసాయ అధికారులు శాసనసభ్యులు, ముత్తుముల అశోక్ రెడ్డి ని గురువారం కలిశారు .

## అనుమతి లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు: మున్సిపల్ కమిషనర్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే15**

పట్టణ పుర ప్రజలకు విజ్ఞప్తి పట్టణములో ఫ్లెక్సీలను ఎవరి ఇష్టానుసారంగ వారు ఎలా పడితే అలా కట్టుచున్నారు. వీటివలన ప్రజల రాకపోకలకు మరియు వాహనదారులకు ఇబ్బంది కలగటంతోపాటు పలు చోట్ల ప్రమాదాలు జరుగుచున్నవి. కావున ఇకనుండి పట్టణంలో మునిసిపల్ కమీషనర్ వారి అనుమతి లేకుండా ఎటువంటి బ్యానర్లు, ఫ్లెక్సీలు మరియు ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయకూడదని తెలియజేయడమైనది. అందుపై పట్టణములో అనుమతి లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు మరియు ప్రకటన బోర్డులు ఏర్పాటు చేసినచో ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 ననుసరించి తగు కఠిన చర్యలు తీసుకొనబడుననితెలియజేయడమైనది.

**గమనిక:** పట్టణములోని ఫ్లెక్సి ప్రింటర్స్ యాజమన్యం వారు పురపాలకసంఘము నుండి అనుమతులు పొందనివారికి ఫ్లెక్సీలు ప్రింటింగ్ వేయరాదనితెలియజేయడమైనది. అట్లు చేయని యెడల, సదరు షాపుల యజమానులపై చర్యలు తీసుకొనబడును.

## భారత్ జవాన్లకు మద్దతుగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

### ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరు జాతీయ జెండాతో పాల్గొనాలి ప్రతి భారతీయ పౌరుడికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపు...

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 15:**

మన భారతదేశంపై పిరికిపంద దెబ్బ తీసిన పాకిస్తానీలకు ఆపరేషన్ సింధుర్ ద్వారా తగిన బుద్ధి చెప్పిన మన భారతదేశ సైనికుల సాహసం గొప్పదని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా చేపట్టిన మన భారత సైనికులకు సంఘీభావంగా ది.16/05/2025 అనగా శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్ నుండి జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు జాతీయ జెండాలు పట్టుకొని ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా జరగబోయే ఈ ర్యాలీలో పలువురు వ్యాపారవేత్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు, విద్యార్థులు,వివిధ హోదాలో ఉన్న ఉద్యోగస్థులు, ఎక్స్ ఆర్మీ ఉద్యోగస్తులు,అలాగే యువతి యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు బాపట్ల నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలు పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.మన భారతదేశంపై దాడులు జరిగితే ఎటువంటి బుద్ధి చెప్పాలో మన ఆర్మీ జవాన్లు ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం గర్వంగా ఉందన్నారు. శుక్రవారం మనందరం చేసే కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని అన్నారు.అందుకు ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలతో పాల్గొనాలని పేరుపేరునా ఓ భారతీయ పౌరుడిగా కోరుతున్నానని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.



# ఘనంగా బుర్రా జన్మదిన వేడుకలు











**కందుకూరు పెన్ పవర్, మే 15**

మాజీ శాసనసభ్యులు, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు, మాజీ వైకాపా జిల్లా అధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకలు పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు 54 కేజీల భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బుర్రా అఖండ మెజార్టీతో గెలుస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. బడుగు బలహీనవర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే బుర్రాతోనే సాధ్యమన్నారు. అబద్ధ మోసపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. వచ్చే ఎన్నికలలో రాజన్న రాజ్యం కోసం జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ఈదర రమేష్, అప్పనబోయిన రాజేష్, వల్లపు ఏడుకొండలు, గంగిరెడ్డి, షేక్ రఫీ, యద్ల మాధవరెడ్డి, తల్లపనేని గోపి, పాటి రమేష్, ప్రసన్నకుమార్, జిల్లెలమూడి కోటేశ్వరరావు, పూసపాటి జగన్మోహన్ రెడ్డి, ముప్పవరపు కిషోర్, రేనమాల అయ్యన్న, చుంచు వెంకటరావు, అనుమాలు లక్ష్మీ నరసింహా, రోశయ్య, దాసరి మాల్యాద్రి, కొత్త రాఘవరెడ్డి, రావులకొల్లు బ్రహ్మానందం, పల్నాటి చెన్నయ్య, నక్క విజయ్ కుమార్, చనమాల కోటేశ్వరరావు, వల్లూరి కోటేశ్వరరావు, షేక్ రహీం, వసంత, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ని కలిసిన ఇంటూరి






**కందుకూరు పెన్ పవర్, మే 15**

ఇటీవల హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబోలు గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని హెలిప్యాడ్ వద్ద జిల్లా మంత్రులు, సహచర శాసనసభ్యులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఘనంగా బుర్రా జన్మదిన వేడుకలు




**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 15**

కందుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ 54వ జన్మదిన వేడుకలను అయ్యవారిపల్లి గ్రామంలో గురువారం వైసీపీ పార్టీ యువ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా బుర్రా మధుసూదన్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేట్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరు ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల పాలిట పెన్నిధి బుర్రా మధుసూదన్ యాదవ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంకం, ప్రసాద్, గద్దగుంట రమణయ్య, బచ్చు వెంగళరావు , ముచ్చు సీతారామయ్య, పందిళ్ళ బ్రహ్మయ్య, టెంకం మాల్యాద్రి, కుమ్మరి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బుర్రా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వల్లెపు

**కందుకూరు పెన్ పవర్ మే 15**

గురువారం పట్టణములోని వైసీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కందుకూరు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు వల్లపు ఏడుకొండలు పాల్గొన్నారు. ఏడుకొండలు జిల్లా వైసీపీ జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్యకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా పైకి ఎదగాలన్న, సంక్షేమ పథకాలు అందాలన్న బుర్రా మధుసూదన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేవుని ఆశీస్సులతో మధుసూదన్ యాదవ్ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని కోరారు. ఏడుకొండల వెంట తన్నీరు దుర్గారావు తదితరులు ఉన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పెళ్లి వేడుకల్లో కాకర్ల సురేష్

**సీతారాంపురం పెన్ పవర్ -మే15**

సీతారాంపురం మండలం బోడ సిద్దాయి పల్లె గ్రామానికి చెందిన బందుగల రమణయ్య శ్రీమతి పద్మావతి కనిష్ట పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి వెంకట స్వర్ణలత పరిణయ మహోత్సవంలో గురువారం ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. వధువు వెంకట స్వర్ణలతను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ , సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యములతో, నిండు జీవితం వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు నాయకులు బంధుమిత్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం మండల టిడిపి కన్వీనర్ కప్పు ప్రభాకర్ రాజు. పాం(డ్రంగి టిడిపి నాయకులు నాగేష్. పగులేటిపల్లి సర్పంచ్ ఆదయ్య. మరియు మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ వెట్టుకూరు చిరంజీవి రెడ్డిమరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్

**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు – మే 15.**

నెల్లూరు జిల్లాలో ఈనెల 19 నుండి ప్రారంభమయ్యే పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు విధులు కేటాయించిన అధికారులందరూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా, అలాగే ప్రథమచికిత్స కేంద్రాలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. హాల్ టికెట్ చూపించిన విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 19 నుండి 28వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు పదోతరగతి అడ్వాన్స్డ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 38 సెంటర్లలో 5422మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు ఏపి ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్‌స్కూల్ టెన్త్ పరీక్షలకు 745 మంది విద్యార్థులకు 12 సెంటర్లు, ఓపెన్‌స్కూల్ ఇంటర్ పరీక్షలకు గానూ 949 మంది విద్యార్థులకు 6 సెంటర్లు ఎంపిక చేసినట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, పరీక్షల తనిఖీ బృందాలను నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఐవో వర ప్రసాద్ రావు, మున్సిపల్, విద్యుత్, మెడికల్ అండ్ హెల్త్, పోలీసు, ఆర్ టి సి అధికారులు పాల్గొన్నారు.





# టీడీపీ కూటమి పాలనలో వ్యవసాయ శాఖకు ఊపిరి

### ఐదేళ్ల తర్వాత మళ్లీ యాంత్రీకరణ

### సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





**వెంకటాచలం, (పెన్ పవర్) మే 15**

వెంకటాచలం మండలంలో గురువారం రైతులకు సబ్సిడీపై పవర్ స్ప్రేర్లు రోటవేటర్లు, బ్రష్ కట్టర్లు, ట్రాక్టర్ డ్రాన్లు, 30 మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు, ఇద్దరికి బ్రష్ కట్టర్లు అందజేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సోమిరెడ్డి మాట్లాడుతూ..... వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయ శాఖను మూతేశారు. దేశమంతా అమలైన అనేక వ్యవసాయ పథకాలు ఏపీ రైతులకు అందకుండా పోయాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ వ్యవసాయ శాఖలో యాంత్రీకరణ ప్రారంభమైంది. ఒక్కో పవర్ స్ప్రేయర్ పై రూ.10 వేలు, బ్రష్ కట్టర్ పై 17,340 సబ్సిడీనీ రైతులు సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.

# సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్



**కావలి పెన్ పవర్ – మే 15**

ఈనెల 20వ తేదీ జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం షాదీ మందిల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు సిఐటియు వసుంధర దేవి ఏఐటీయూసీ మల్లి అంకయ్య ఏఐఎఫ్ టి యు న్యూ ఎల్ శ్యామల అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కొరకు పని చేస్తున్నదని ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోర్సులను తెచ్చిందని వీటి వలన కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటాయని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు ఈ లేబర్ కోర్స్వలన కార్మిక చట్టాలు నిర్వీరం అయ్యే ప్రమాదం ఉన్నదని అన్నారు. 10 సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26,000 అమలు చేయకుండా విద్యుత్ రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్,స్టీల్ ప్లాంట్ లాంటి ఇంకా మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నదని పరిపాలించే పాలకులు పెట్టుబడిదారుల లాభాలు చేకూర్చడమే వారు పనిగా పెట్టుకున్నారని తెలిపారు. కార్మికులను కష్టాల్లో నెడుతున్నారని కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నదని ఈ ప్రమాదకరమైన విధానాలకు కార్మికులు ఐక్యంగా పోరాటాలు కొనసాగించి కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఉన్న చట్టాలను మార్పు చేస్తూ కార్మికులకు ప్రమాదకరమైన చట్టాలను తీసుకొస్తున్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నాయని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా అంబానీ ఆదాని లాంటి వారికి లాభాలు చేకూర్చేందుకు ప్రైవేటీకరణ వైపు పరుగులు తీస్తున్నాయని ఈ విధానాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీ కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టి యు న్యూ %ఉ% లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఏఐటీయూసీ నాయకులు రాజగోపాల్ , కోపర్తి నాగరాజు, సిఐటియు, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# రెండోసారి మండల సమావేశం వాయిదా


### కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు వెల్లడించిన ఎంపీపీ.




కావలి రూరల్ – పెన్ పవర్ మే 15

కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం రెండోసారి మళ్లీ వాయిదా వేశారు. ఎంపీపీ ఆలూరి కొండమ్మ అధ్యక్షతన సమావేశం ప్రారంభం అయ్యింది. ఎంపిడిఓ శ్రీదేవి, అన్నీ శాఖల అధికారులు, హాజరయ్యారు. కానీ ఈనెల ఆరవ తేదీన మండల సర్వేసభ్య సమావేశం నిర్వహించగా ఎంపీటీసీలు హాజరుకాక కోరం లేక గురువారానికి వాయిదా వేశారు. అయితే గురువారం కూడా ఎంపీటీసీలు గైహాజరు కావడంతో రెండోవసారి సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ ఆలూరి కొండమ్మ తెలిపారు.

# ఎస్సీ హాస్టల్ మరమ్మత్తుల పరిశీలన



**సీతారాంపురం పెన్ పవర్–మే 15**

సీతారాంపురం మండల కేంద్రంలోని ఏసి హాస్టల్ నందు చేస్తున్న మరమత్తు పనులను గురువారం ఏ ఎస్ డబ్ల్యూ ఓ కె ఆదిలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాస్టల్ మరమ్మతు పనులను పాఠశాలలు ప్రారంభించే లోపు పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో ఎలా చూడాలని కాంట్రాక్టర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీ హాస్టల్ వార్డెన్ రమణారెడ్డి, ఆర్ అండ్ బి వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు


# మే 23న శ్రీ అంకమ్మ తల్లి మెగా క్రికెట్ టోర్నమెంట్

**సీతారాంపురం పెన్ పవర్–మే15**

సీతారాంపురం మండలం అయ్యవారిపల్లి లోని గౌతమ్ నగర్ లో మే 23న శ్రీ అంకమ్మ తల్లి మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానట్లు టోర్నమెంట్ నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి.. 59116... రెండవ బహుమతి....20116... ఉంటాయని తెలిపారు. ఈ టోర్నమెంట్ హార్డ్ టెన్నిస్ బాల్ తో నిర్వహిస్తామని ఆర్గనైజర్స్ నన్నం చెన్నకేశవులు తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనదొలచిన టీమ్స్ 1999 ఇంటర్ ఫీజు చెల్లించవలసిందిగా చెప్పారు. పేరు నమోదు చేయదలచిన వారు 7993905983, 8106264904 నెంబర్లను సంప్రదించవలసిందిగా ఆర్గనైజర్స్ తెలిపారు.



# జగన్ ప్రభుత్వంలో శ్రీ యెర్నిమాంబ ఆలయా న్ని విస్తరిస్తాం





- నీల ధార యాత్రలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్
- ఆవరణంలో శాశ్వత షెడ్డు నిర్మాణం చేపట్టాలి
- 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 15** :శ్రీ యెర్నిమాంబ అమ్మవారి జాతరోత్సవాల్లో జీవీఎంసీ 41 వ వార్డు జ్ఞానాపురంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వ ర్యంలో జరిగిన నీలదార యాత్రలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొని అమ్మవారినీ దర్శించుకున్నారు. జ్ఞానపురం నుండి అమ్మవారి ఆలయం వరకు భారీగా స్థానిక మహిళలతో పసుపు నీళ్ల బిందులు పట్టుకొని జరిగిన యాత్రలో వాసుపల్లి పాల్గొని చీర, పసుపు కుంకుమ బుట్టను తలపై పట్టుకుని ఆలయానికి నడిచి వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఆయనతోపాటు వైసీపీ కార్పొరేటర్లు కోడిగుడ్ల పూర్ణిమ, తోట పద్మావతి, కోరుకొండ వెంకట స్వాతి దాస్, రెయ్యి వెంకటరమణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ ఎంతగానో కృషి చేశారన్నారు. మళ్లీ ప్రజల ఆశీస్సులతో రానున్న జగన్ ప్రభుత్వంలో పంటల తల్లి, సంతాన దేవతగా ప్రసిద్ధిగాంచిన ఇక్కడి శ్రీ యెర్నిమాంబ అమ్మవారి ఆలయాన్ని మరింత విస్తరించే విధంగా కృషి చేస్తానని అమ్మవారి పాదాల సాక్షిగా వాసుపల్లి తెలిపారు. కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ మాట్లాడుతూ గతంలో ఇక్కడి ఆలయాన్ని తొలగించే ప్రక్రియలో వాసుపల్లి గణేష్ కుమార్ అడ్డుకొని స్థానికంగా అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. మళ్లీ వైసిపి ప్రభుత్వం లోనే వాసుపల్లి గణేష్ కుమార్ నేతృత్వంలో భక్తులకు సౌకర్యార్థం అన్ని వసతులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధిని అడ్డుకునే కుతంత్ర రాజకీయాలు చేస్తున్నారని కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్థానిక అమ్మవారి ఆలయంలో శాశ్వత షెడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లండ రమణ, 41వ వార్డు వైసిపి నాయకులు వేలంగిని రావు, కుమార్, మురళి, కిషోర్ అప్పారావు, పరీష్, అర్జున్, భవాని, రవి, ప్రసన్న, శ్యామ్ బాబ్జి, ప్రసాద్, గనగళ్ళ, రామరాజు, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-బీట్స్ విధానం అమలుతో పోలీసు గస్తీ పటిష్టం

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మే 15** :రాత్రి/పగటి పహారాను లైవ్లో పర్యవేక్షించి, సమయానుకూలంగా సిబ్బందిని అవసరమైన ప్రాంతానికి పంపవచ్చునన్న జిల్లాలో నేరాలను నియంత్రించుటకు "ఈ-బీట్స్" విధానంను అమలు చేసి, పోలీసు గస్తీని మరింత పటిష్టం

చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 15న తెలిపారు. ఈ-బీట్స్ విధానంపై పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించి, ఈ-బీట్స్ అమలు చేయుటలో వారి సందేహా లను నివృత్తి చేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూమ్ మీటింగు నిర్వహించారు, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - పోలీసు గస్తీలో సాంకేతిక పరిజ్ఞానంను వినియోగిస్తూ ఈ-బీట్స్ విధానంతో పోలీసు గస్తీని మరింత పటిష్టం చేసి, పోలీసు పహారాను సమర్ధవం తంగా, పారదర్శకంగా అమలు చేయనున్నామ న్నారు. ఈ విధానంతో పోలీసు గస్తీని ట్రాక్ చేయడం, వారి నిర్వహించే పహారా విధులను విశ్లేషించడం, పర్యవేక్షించడం లైవ్లోనే చేయను న్నామన్నారు. ఈ బీట్స్ విధానంలో పోలీసు స్టేషనులో పని చేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ముందుగా యూజర్ ఐడిలు, పాస్వర్డ్స్ క్రియేట్ చేయడం జరుగుతుంద న్నారు. పోలీసు స్టేషను పరిధిలోని వివిధ ప్రాంతాలను బీట్లుగా క్రియేట్ చేసి, వాటిని రాత్రి లేదా పగలు వహారాకు వెళ్ళేపోలీసుల యూజర్ ఐడిలకు అనుసంధానం చేస్తామన్నారు. ఈ బీటు క్రియేట్ చేసే సమయంలో బీటు సిబ్బంది నిర్వహించాల్సిన విధులు, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన ఎ.టి.ఎం. కేంద్రాలు, బస్టాండులు, రైల్వే స్టేషనులు, బ్యాంకులు, లాక్డ్ హౌస్లు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల వివరాలు, షాపింగ్ మాల్స్ వంటి వాటి వివరాలు, ఏ ప్రాంతంలో ఎంత సమయం పహారా కాయాలి, గస్తీ తిరగాలన్న విషయాలు నమోదు చేయబ డతాయన్నారు. ప్రతీ రోజూ పోలీసు స్టేషను అవసరాలు, ప్రాధాన్యతలను అనుసరించి, ఈ బీటును మార్పులు చేసుకోవచ్చునన్నారు. పోలీసులు గస్తీ నిర్వహించే సమయంలో ఏదైనా సంఘటనలు జరిగినట్లయితే వాటి ఫోటోలను ఈ-బీట్ అలర్ట్స్ అనే అప్లిస్తో సంబంధిత అధికారులు ఎక్కడ నుండైనా పరిశీలించ వచ్చు నన్నారు. ఈ-బీట్స్ అమలుతో పోలీసు సిబ్బంది నిర్వహించే గస్తీ విధులను లైవ్లోను, గస్తీ పూర్తయిన తరువాత వారు ఎక్కడ, ఎంత సమయం, ఏవిధంగా విధులు నిర్వహించినది నివేదికతో సంబందిత ఎస్.హెచ్.ఓ. మరియు జిల్లా ఎస్పీ సులువుగా తెలుసుకొనే వెసులు బాటు ఉంటుందన్నారు. సమయ పాలన, గస్తీని, పహారాని పటిష్టం చేయడం వలనల నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు.

అత్యవసర సమయంలో బీటు సమాచారాన్ని విశ్లేషించి, నేర ప్రాధాన్యత ఉన్న ప్రాంతానికి బలగాలను సంఘటనా స్థలంకు పంపవచ్చునని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ-బీట్స్ యాప్ పని చేసే విధానాన్ని టెక్నీషియన్ హర్ష బందలం జూమ్ ద్వారా పోలీసు అధికారులు,

సిబ్బందికి వివరించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ జూమ్ మీటింగులో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, ఎస్బి సిఐలు ఎ.వి.లీలా రావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనాభివృద్ధి పై కాన రాని బాధ్యత..?



- సుమారు నాలుగేళ్లయినా పత్తాలేని పాలకవర్గ సమావేశం...
- గిరిజనుల పట్ల వైసిపి, కూటమి పాలకుల సవతి ప్రేమ..
- పక్కదారి పడుతున్న గిరిజన సంక్షేమానికి చెందిన ఐటిడిఏ నిధులు
- సుమారు 6 కోట్ల పైబడి నిధులు కలెక్టరేట్ కు తరలింపు...!
- గవర్నమెంట్ ఫండ్స్ పై వచ్చిన వడ్డీ ఏమవుతోంది...?
- ఇన్చార్జిలతో నెట్టుకొస్తున్న ఐటీడీఏ పాలన
- గిరిజనేతరుల పాలవుతున్న నిధులు, ఉద్యోగాలు
- అప్పుడు డిప్యూటీ సీఎంలు, ఇప్పుడు గిరిజన శాఖ మంత్రి ఉన్నా పాలకవర్గ సమావేశం సున్నా...!
- పార్వతీపురం ఐటిడిఏ తీరుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కురుపాం /పార్వతీపురం:పెన్ పవర్, మే-15,** పార్వతీపురం ఐటీడీఏ అధికారులు, పాలకులకు గిరిజనాభివృద్ధిపై బాధ్యత లేకపోవడం వల్లే ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడం లేదని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, జిల్లా నాయకులు కోలా కిరణ్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకర్రావు తదితరులు పార్వతీపురం ఐ టి డి ఏ వద్ద విలేకరులతో మాట్లాడారు. సుమారు నాలుగేళ్ల క్రితం నిర్వహించిన ఐటిడిఏ పాలకవర్గ సమావేశం గురువారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి, మళ్లీ వాయిదా వేయటం, వాయిదాల పేరుతో దాటు వేయటం అధికారులకు కొత్తేమీ కాదన్నారు. గతంలో వైసిపి గిరిజనాభివృద్ధి పట్ల చిన్న చూపు చూడటం వల్లే పాలకవర్గ సమావేశాలు నిర్వహించలేకపోయిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల బట్టి చూస్తే అధికారులు, కూటమి పాలకులు గిరిజనులపై సవతి ప్రేమ చూపిస్తున్నారనేది స్పష్టమవుతోందన్నారు. వైసిపి కాలంలో డిప్యూటీ సీఎంలు, కూటమి పాలనలో గిరిజన శాఖ మంత్రి ఉన్నప్పటికీ పాలకవర్గ సమావేశాలు నిర్వహించలేకపోవటం బాధాకరమన్నారు. గిరిజనులమని చెప్పుకొని, గిరిజనుల ఓట్లతో పదవులు పొందిన వైసిపి, టిడిపి పాలకులు గిరిజనాభివృద్ధి కోసం, గిరిజన సంక్షేమం కోసం పాటుపడాల్సిన ఐటీడీఏ నిర్వీర్యం అవుతుంటే కనీస చర్యలకు ఉపక్రమించకపోవడం బాధాకరమన్నారు. గిరిజనుల సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి చక్కని ప్రణాళికలు రచించి, వారి అభివృద్ధి కోసం ఎంతో దోహద పడే పాలకవర్గ సమావేశాలు జరపకపోవడం గిరిజనుల దౌర్భాగ్యం అన్నారు . పాలకవర్గ సమావేశాలు జరిపితే ఐటీడీఏ లో జరిగిన అవినీతి, అవకతవకలు బయటపడతాయన్న భయంతోనే పాలకవర్గ సమావేశాలు నిర్వహించడం లేదని అనుమానించవలసి వస్తోంది అన్నారు. ఇదిలా ఉండగా గిరిజన సంక్షేమానికి వినియోగించాల్సిన ఐటిడిఏ నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. సుమారు 6 కోట్లకు పైబడి ఐటీడీఏ నిధులు కలెక్టరేట్ కు తరలిపోయినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే ప్రభుత్వ బ్యాంకుల్లో ఉన్న ఐటిడిఏ నిధులు ప్రైవేట్ బ్యాంకులకు మారినట్లు పార్వతీపురంలో గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వ నిధులు పై వచ్చిన వడ్డీ ఏమవుతుందని ప్రశ్నించారు. అది కూడా గిరిజన సంక్షేమానికి వినియోగించకుండా పక్కదారి పడుతోందని ఆరోపించారు. ఐటీడీఏ ఫిక్స్ డ్ డిపాజిట్లు కూడా మాయమవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఐటీడీఏ నిధులు అధికారుల భవనాల సోయగాలకు వినియోగిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదన్నారు. ఒకప్పుడు కళకళలాడే ఐటిడిఏ జిల్లా కలెక్టరేట్ వచ్చాక మసకబారి వెలవెలబోతోందన్నారు. కీలకమైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారితో పాటు పలు పోస్టులు ఇన్చార్జిలతో నెట్టుకు రావటం వలన గిరిజనాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు . ఇదిలా ఉండగా అవినీతిని ఎదుర్కొంటున్న అధికారులపై చర్యలు దాదాపు శూన్యంగానే ఉన్నాయన్నారు. గత రెండేళ్లుగా గిరి వెలుగు ఏపీడి పై వస్తున్న అవినీతి ఆరోపణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఇక తాగునీరు, చెక్ డ్యాములు, గిరిజన అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర మాట తదితరవి వరసకు కూడా కానరావడం లేదన్నారు. జిసిసి దాదాపు అంపశయ్యపై ఉందని ఆరోపించారు. గిరిజనులకు చెందాల్సిన నిధులు గిరిజనేతలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. గిరిజనుల ఉద్యోగాలు హాయిగా గిరిజనేతరులు అనుభవిస్తున్నారన్నారు. దీనికి ఉదాహరణగా గిరిజనేతరుడైన ఓ విలేకరి కుమార్తె కు ఉద్యోగం ఇచ్చారని గిరిజన సంఘాలు ఐటిడిఏ వద్ద చేసిన ధర్నాను గుర్తుకు తెచ్చారు. ఏటా గిరిజన విద్యార్థుల మృత్యు ఘోష ఆగడం లేదన్నారు. ఐటీడీఏ పెట్రోల్ బంక్ ద్వారా వస్తున్న లాభాలు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. వచ్చిన లాభాలు గిరిజన సంక్షేమానికి వినియోగించాలన్నారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి కనీసం జీతాలు కూడా పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, రోడ్లు తదితరవి గిరిజనులకు ఎప్పటికీ పుష్కలంగా అందుతాయోనని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం పార్వతీపురం ఐటిడిఏ పై దృష్టి సారించి, పక్కదారి పట్టిన నిధులపై, అవినీతి, అవకతవకలపై దర్యాప్తు చేయాలన్నారు. ఐటీడీఏ నుండి పక్కకు మళ్ళిన కోట్లాది రూపాయల నిధుల నిగ్గు తేల్చి, గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రవ్యాప్త ఆటోలు వ్యాన్లు బంద్ ప్రభుత్వాని కి కళ్ళు తెరిపించాలని డ్రైవర్ల పిలుపు

- మే 24 రాష్ట్ర వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 15** :విశాఖ జిల్లాలో ఆటోలు వ్యాన్లు బంద్ ను సమ్మె జయప్రదం చేయండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి డ్రైవర్ల పిలుపు నిచ్చారు మే 24 రాష్ట్ర వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె విశాఖ జిల్లాలో ఆటోలు బంద్ నుజయప్రదం చేయాలని రాష్ట్రవ్యాప్త ఆటోలు వ్యాన్లు బంద్ చేసి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని కోరుతూ మే 16 ఉదయం 10:30 కి ఆర్టీసీ ఇన్ గేటు వద్ద ఆటో డ్రైవర్లు ప్రచార కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి జివామనమూ ర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలు గు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని మే 20 నసార్వత్రిక సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు బంద్ ను జయప్రదం చేయాలని డ్రైవర్లు కుపిలుపుని చ్చారు చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని వాహన మిత్ర 15000 డ్రైవర్ల పిల్లల తల్లికి వందనం జరిమానాలపై జీవనం 21 రద్దు చేయాలని డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ నిత్యవసర వస్తుందరలో తగ్గించాలని నగర పరిధిలో ఉబర్ ఓలా రాపిడ్ వాహనాలు విశాఖ నగరంలో ఆటోలకి పార్కింగ్ స్థానాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి సిహెచ్ కాసుబాబు ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చంద్రబాబులు కార్మిక హక్కులను కాలరాస్తూ బడ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ పేదవాలైన ఆటో డ్రైవర్లకు తిండి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా డీజలు పెట్రోలు గ్యాస్ ధరలు భారీగా పెట్టి ప్రజల మీద ఆర్థిక భారాలు వేసుకున్నారని ఈ విధానాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మే 20 న విశాఖలో ఆటోలు బంద్ సమ్మెలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యుశివాజీ రవి కృష్ణ దేవుడు నూకరాజు బి సూర్యారావు పి అప్పలరాజు సిహెచ్ నాయుడు కే రాము టీ నగేష్ వై వెంకట్ లు పాల్గొన్నారు ఇట్లు స్టాండ్ అధ్యక్షులు అప్పలరాజు




# పశ్చిమ నియోజకవర్గం పునః రూపకల్పన ప్రతిపాదనలకై సమావేశం.

- జీవీఎంసీ 5వ జోనల్ కమిషనర్ బి.రాము.

**విశాఖ పశ్చిమం పెన్ పవర్ మే 15** :మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో ఉన్న ఎనిమిది జోన్ల పరిధిలో పరిపాలనా సౌలభ్యం నేపథ్యంలో పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పునః రూపకల్పన చేసేందుకు ప్రతిపా దనలు తయారు చేయుటకు 16వ తేదీన సమా వేశం నిర్వహించబడునని 5వ జోన్ జోనల్ కమిషనర్ బి.రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖ పట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధి పునః రూపకల్పనకై జ్ఞానపురం జోన్-5 కార్యాలయం లోని సమావేశ మందిరము నందు తే 16.05.2025 శుక్రవారం ఉ.గం. 11.00 గంటలకు 5వ జోనుకు సంబంధించి ప్రజా ప్రతినిధులు, నివాసిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ రంగాలలో అనుభవజ్ఞులైన పౌరుల సూచనలు, సలహాలను స్వీకరించుటకై సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు.

# జల జీవన్ మిషన్ ద్వారా దేవరపల్లి పంచాయతీలో బోర్ల తవ్వకం

- సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలోని లక్కవరం,మెట్ట గూడ గ్రామాల్లో జల జీవన్ మిషన్ ద్వారా బోర్ల తవ్వక కార్యక్రమంను స్థానిక సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుజ్జి బాబు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే మా పంచాయతీకి అభివృద్ధి ఫలాలు దప దపాలుగా అందుతున్నాయి. మేమంతా ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు, కూటమి నాయకులు లకే రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు. పంచాయతీ అభివృద్ధిలో ఈ చర్యలు మైలురాయిగా నిలుస్తాయని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త చట్టం ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు..


- జేఏసీ పార్వతిపురం మన్యం జిల్లా కమిటీ..




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే -15.** ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్వతీపురం మన్యం జిల్లాలోని ఐటీడీఏ ఎదుట ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ సమితి ఏజేఏసీ పార్వతిపురం మన్యం జిల్లా తరఫున గురువారం రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది

ఈ నిరాహార దీక్షలో ఇటీవల డీఎస్సీ 2025 మెగా డీఎస్సీలో ప్రకటించిన ఐటిడిఏ పరిధి ఏజెన్సీ ప్రాంతంలోని టీచర్ పోస్టులను మినహాయించి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఆదివాసులల్లే నియమించాలని ఆదివాసి నిరుద్యోగం నిరక్షరాస్యత దృష్ట్యా షెడ్యూల్ ప్రాంతం ఉపాధ్యాయులు నియమకాలు చట్టం రూపొందించాలని మరియు ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి (టి ఏ సి) లో ఏడుగురు ఎస్టి ఎమ్మెల్యేలు ఉన్నందున మిగిలినవారినీ ఎస్టీలకు చెందిన వారిలో పూర్తిస్థాయి కమిటీ నియమించాలని ఈ రిలే నిరాహార దీక్ష సందర్భంగా ప్రభుత్వానికి కోరడమైనది లేనిపక్షంలో ఈ పోరాటం మరింత ఉధృతంగా చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి.జయన్న , ఎం.అమర్నాథ్ వై.సూర్యనారాయణ, టి సత్యనారాయణ, డి. సీతారాం, ఐ. రామకృష్ణ ఎ .చంద్రశేఖర్ కే గౌరమ్మ పి. రంజిత్ కుమార్, యు.మల్లయ్య గౌడ్ సురేష్ ఎం నాగభూషణ తదితరనిరుద్యోగ యువత పాల్గొన్నారు

# ఆర్.వి.నగర్-పాలగడ్డ అంతర్రాష్ట్ర రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎంపీకి వినతిపత్రం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలానికి చెందిన ఆర్.వి.నగర్ నుంచి వై.రామవరం మండలంలోని పాలగడ్డ వరకు కొనసాగుతున్న అంతర్రాష్ట్ర రోడ్ గత 12 సంవత్సరాలుగా మరమ్మతుల్లేక శిథిలావస్థకు చేరడంతో,ప్రజలు ఆ మార్గంలో ప్రయాణించడానికి భయపడే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజారాణికి సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో స్థానిక పెద్దలు నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ స్పందిస్తూ, రోడ్డుపై తగిన చర్యలు తీసుకొని పనులు త్వరితగతిన ప్రారంభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. పేరుకే అంతర్రాష్ట్ర రోడ్ అయినప్పటికీ, కనీస మరమ్మత్తులు కూడా జరగకపోవడం చాలా బాధాకరమని సర్పంచ్ వ్యాఖ్యానించారు. ఈ రోడ్డును ఉపయోగించి మెరుగైన వైద్యం కోసం మైదాన ప్రాంతాలకు వెళ్లే వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో, మాజీ వైఎస్ సర్పంచ్ కారే శ్రీనివాసు, చింతపల్లి క్యాంపు గ్రామస్తుడు కొర్ర జగ్గారావు పాల్గొన్నారు.

# కడప రెడ్డమ్మ పగ తీర్చేసుకున్నారుగా

**కడప, మే 15, పెన్ పవర్:** కడప జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి కసి తీర్చుకున్నారు. కడపలో ఫైర్ బ్రాండ్ లీడర్ గా మాధవి రెడ్డి గెలిచారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ ఆమె నిత్యం వార్తల్లో ఉంటున్నారు. కడప రెడ్డమ్మగా ఆమె దూకుడుతో వ్యవహరిస్తున్న తీరు కొన్ని సార్లు విమర్శలకు ఎదురవుతున్నప్పటికీ ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. మాధవి రెడ్డి కడప జిల్లాలో టీడీపీలో ఫైర్ ఉన్న లీడర్ గా ఎదుగుతున్నారు. కడప జిల్లా వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కావడంతో మాధవీ రెడ్డి కి టీడీపీ కూడా అదే స్థాయిలో ప్రయారిటీ ఇస్తుంది. పార్టీ అన్ని రకాలుగా అండగా నిలుస్తుంది. తాజాగా కడప మేయర్ సురేష్ బాబును పదవి నుంచి తొలగించి తన పవర్ ఏంటో మాధవిరెడ్డి చూపించగలిగారువైసీపీకి, సురేష్ బాబుకు సానుభూతి వస్తుందా? లేదా? అన్నది పక్కన పెడితే తాను అనుకున్నది సాధించడంలో మాధవి రెడ్డి ముందున్నారని మాత్రం చెప్పాలి. తాను శపథం చేసినట్లుగానే తనకు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో వేదికపై కుర్చీ ఇవ్వనందుకు చివరకు మేయర్ కుర్చీనే లాగేశారు. మున్సిపల్ నిబంధనలను అడ్డుపెట్టి మేయర్ సురేష్ బాబును పదవి నుంచి తొలగించారు. మేయర్ సురేష్ బాబు తన కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్న సంస్థకు అరవై లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులు అప్పగించారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా కడప మేయర్ సురేష్ బాబుపై వేటు వేసింది. దీంతో ఆయన కుర్చీ ఇవ్వనందుకు తన కుర్చీనే కోల్పోవాల్సి వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో కడప జిల్లాలోనూ తెలుగుదేశం పార్టీ ఏడు నియోజకవర్గాల్లో గెలిచింది. పది శాసనసభ నియోజకవర్గాలున్న కడప జిల్లాలో తొలిసారి కూటమి పార్టీలకు ఇంతటి పెద్ద స్థాయిలో విజయం లభించింది. గతంలో ఇన్ని స్థానాలను టీడీపీ ఎప్పుడూ గెలవలేదు. మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని సత్తా చాటింది.యితే కడప నియోజకవర్గంలో 1999లో గెలిచిన తర్వాత మళ్లీ టీడీపీ గెలిచింది 2024 లోనే. 1999 తర్వాత ఇక టీడీపీ అక్కడ గెలవలేదు. అంటే దాదాపు రెండున్నర దశాబ్దం కడప నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురలేదనే చెప్పాలి. ఈసారి మాత్రం మాధవి రెడ్డి గెలిచి తన సత్తాను చాటారు. దీంతో ఆమెకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా అది సాధ్యం కాలేదు.మాధవీ రెడ్డి భర్త కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి. తొలి నుంచి ఆయన కుటుంబం టీడీపీలోనే కొనసాగుతుంది. ఆర్థికంగా, సామాజికపరంగా బలమైన కుటుంబంగా పేరుంది. జగన్ సొంత జిల్లాలో అదీ కడపలో గెలవలేకపోయినా పార్టీ జెండాను రెడ్డప్పగారి కుటుంబం వదిలి పెట్టలేదు. ఈసారి మాత్రం తన సతీమణి మాధవరెడ్డికి టిక్కెట్ తెచ్చుకుని మరీ గెలిపించుకున్నారు. మాధవీ రెడ్డి గెలిచిన దగ్గర నుంచి స్పీడ్ గానే ఉన్నారు. కార్పొరేషన్ లో కుర్చీ కోసం చేస్తున్న గలాటా కూడా కొంత కాంట్రవర్సీగా మారినా ఆమె వెనక్కు తగ్గలేదు. కార్పొరేషన్ సమావేశంలోనే మాధవి రెడ్డి శపథం చేశారు. తనకు వేదికపై కుర్చీ వేయని నువ్వు కుర్చీలో ఉలా ఉంటావో చూస్తానంటూ వెళ్లిపోయారు. అనుకున్నట్లే మాధవి రెడ్డి అనుకున్నది సాధించారు.

**కాంట్రాక్టు పనులకు అప్పగించారని...**

మేయర్ ను సురేష్ బాబును ప్రభుత్వం తొలగించింది. మున్సిపల్ శాఖ నిబంధనలను ఉల్లంఘించి తమ బంధువులకు కాంట్రాక్టు పనులకు అప్పగించారన్న ఆరోపణలపై కడప మేయర్ సురేష్ బాబును ఆ పదవి నుంచి తొలగించింది. మున్సిపల్ చట్టాలను ఉల్లంఘించారని విచారణలో తేలిందని మున్సిపల్ శాఖ తెలిపింది.దీనిపై నోటీసులు ఇచ్చిన మున్సిపల్ శాఖ విచారణకు హాజరు కావాలని కోరింది. నిన్న సురేష్ బాబు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ శాఖ కార్యదర్శి ఎదుటహాజరయ్యారు. తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన సంస్థకు అరవై లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులకు అప్పగించారన్న ఆరోపణలపై ఆయనను తొలగిస్తూ నిర్ణయిం తీసుకున్నారు. ప్రభుత్వం సురేష్ బాబుపై అనర్హతవేటు వేసింది.

# బుగ్గన పార్టీ మారుతున్నారా..

**కర్నూలు మే 15, పెన్ పవర్:**

వైసీపీ ప్రభుత్వంలో తిరుగులేని స్థాయిలో చక్రం తిప్పిన ఆర్థికశాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. వినిపించడం లేదు. 2024 ఎన్నికలలో బుగ్గన పరాజయం పాలయ్యారు. కర్నూలు జిల్లా డోన్ లో తెలుగుదేశం అభ్యర్థి కోట్ల విజయం సాధించారు. డోన్ లో తెలుగుదేశం జెండా ఎగరడం పదేళ్ల తర్వాత ఇదే తొలిసారి. చంద్రబాబు వ్యూహం ఫలించి కోట్ల విజయం సాధించారు. బుగ్గన పరాజయం పాలయ్యారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు ఆర్థిక మంత్రిగా చక్రం తిప్పి, ఐదేళ్లూ వరుసగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన బుగ్గన ఆ ఓటమితో డోన్ లో అడ్రస్ లేకుండా పోయారు. అపర మేధావిలా అసెంబ్లీ లో వ్యవహరించిన ఆయన ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో తన వ్యాపార వ్యవహారాల కోసం జగన్‌కి హ్యాండ్ ఇచ్చే ఆలోచన చేస్తున్నారంట. అయితే కూటమి పార్టీలు నో ఎంట్రీ బోర్డు పెట్టడంతో ఏం చేయాలో తోచక అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారన్న టాక్ నడుస్తోంది.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్ రాజకీయం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. గతంలో ఈ సెగ్మెంట్ లో ప్రస్తుతం తెలుగుదేశంలో ఉన్న కేఈ, కోట్ల కుటుంబాలే ప్రత్యర్థులుగా కొనసాగాయి. 1978 నుంచి 2009 వరకు ఆ రెండు ఫ్యామిలీ మధ్యే ఎలక్షన్ వార్ నడుస్తూ వచ్చింది. 2014లో వైసీపీ నుంచి ఎంట్రీ ఇచ్చిన బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అనూహ్యంగా కేఈ కృష్ణమూర్తిపై గెలుపొందారు. రెండోసారి కూడా గెలిచిన బుగ్గన ఆర్థిక మంత్రిగా అయిదేళ్లు చక్రం తిప్పారు రాజకీయ ప్రత్యర్థులైన దిగ్గజ కుటుంబాలు కేఈ, కోట్ల కుటుంబాలు గత ఎన్నికల సమయానికి ఒకే గూటి కిందకు చేరడం, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో బుగ్గనకు ఘోర పరాజయం తప్పలేదు. అదీ కాక నియోజకవర్గానికి అందుబాటులో ఉండకుండా అసెంబ్లీలో పిట్టకథలు చెప్తూ గడిపేసిన బుగ్గనపై డోన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ ఓటమి తర్వాత బుగ్గన డోన్ వాసులకు నల్లపూసై పోయారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఆయన అక్రమాలపై కూటమి సర్కారు



దృష్టి సారిస్తోందన్న ప్రచారంతో భయపడి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకులను, వారి వ్యాపారాలను టార్గెట్ చేస్తూ బుగ్గన వేధింపులకు గురి చేశారన్న ఆరోపణలున్నాయి. అదే విధంగా బుగ్గనను ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం ఎప్పుడూ రాలేదు, అమరావతి, ఢిల్లీలోనే ఎక్కువ సమయం గడుపుతూ నియోజకవర్గంలో ప్రజలకు దూరమయ్యారు. అంతేగాక సొంత పార్టీ కేడర్‌ను కూడా బుగ్గన పట్టించుకోలేదని టాక్. వాటికి తోడు సొంత మండలం బేతంచెర్లలోనే బుగ్గన తీవ్రస్థాయిలో అరాచకాలకు పాల్పడ్డారంట. ప్రస్తుతం కేసుల భయం వెంటాడుతుండటంతో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వైసీపీని వీడి జగన్‌కు హ్యాండ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారంట. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు అప్పుల కోసం ఢిల్లీ చుట్టూ తిరిగి అక్కడి పెద్దలతో అంతో ఇంతో పరిచయాలు పెంచుకున్న ఆయన.. బీజేపీలో చేరడానికి వారితో మంతనాలు సాగిస్తున్నారంట. అందుకే ఆయన వైసీపీ కార్యక్రమాల్లో కూడా కనిపించడం లేదనీ, ఎక్కువ టైమ్ ఢిల్లీలోనే గడుపుతున్నారని బుగ్గన అనుచరులు చెప్పుకుంటున్నారంట. బీజేపీలో చేరడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాల సంగతి తెలిసి డోన్ కూటమి నేతలు తమ అధిష్టానాలపై తీవ్ర ఒత్తిడి తెచ్చారంట. దాంతో బుగ్గనకు కూటమి పార్టీల్లో ఎంట్రీకి డోర్స్ క్లోజ్ అయిపోయారంటున్నారు. ఆ క్రమంలో బుగ్గన ఆచూకీ ఆయన సొంత అనుచరులకే అంతుపట్టకుండా తయారైందంట.

# చెవిరెడ్డి భాస్కరరెడ్డి గాయబ్...

**తిరుపతి, మే 15, పెన్ పవర్:** వైసీపీలో కీలక నేతగా వెలుగొందిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అధికారంలో ఉన్నంత కాలం తెగ దూకుడు ప్రదర్శించారు. అలాంటి ఫైర్‌బ్రాండ్ కన్నీళ్లు పెట్టుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. తన స్వగ్రామం తుమ్మలగుంట అత్మీయసభలో మీకు అన్ని చేశాను, కాని మీరు నా కొడుకును ఓడించారంటూ తన మనోవేదన వెళ్లగక్కిన సందర్భంలో ఆయన కళ్లు చెమర్చాయి. గత 11 నెలలుగా గ్రామస్తులలో ఎలాంటి సమావేశాలు పెట్టని అయన తాజాగా ఉన్నట్లుండి మీటింగ్ పెట్టారు. అసలు చెవిరెడ్డి ఎందుకు అంత అత్యవసరంగా అత్మీయ సమావేశం ఏర్పాటు చేశారనేది చర్చనీయాంశంగా మారింది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో వైసిపి కీలక నాయకుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అంటే తెలియని వారుండరు. జగన్ ప్రభుత్వంలో తుడా చైర్మన్‌గా వ్యవహరించిన ఆయన మంత్రి పదవి దక్కించుకోలేక పోయినప్పటికీ.. చాలా మంది మంత్రుల కంటే ఎక్కువగానే చెలాయించారు. జగన్‌కు అత్యంత సన్నిహితుడైన చెవిరెడ్డి ఏకంగా తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్‌లో తిరుమల దేవాలయ సెట్ వేయించి తన నాయకుడితో ఉగాది వేడుకలు నిర్వహింప చేసి తన వీరవిధేయత చాటుకుని విమర్శల పాలయ్యారు.2014లో టీడీపీలోని అనైక్యతతో చంద్రగిరిలో సొంత సామాజికవర్గం గల్లా అరుణకూమారిని వ్యతిరేకించడంతో చెవిరెడ్డి మొదటిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత 2019లో జగన్ గాలిలో సునాయాస విజయం సాధించారు. అయితే మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గంలో పట్టు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గం వ్యాప్తంగా పండుగలకు తాయిలాలు పంచడంతో పాటు ఇంటింటికి శుభాకాంక్షలు వెళ్ళేవి. దానికి తోడు వాలంటీర్ వ్యవస్థ రాక ముందే తానే నియోజకవర్గంలో అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకుని మంత్రాంగం సాగించారు. అలా అన్నీ కలిసి వచ్చి 2019లోఆయన భారీ మెజార్టీతో గెలవగలిగారు.ఎన్నికల తర్వాత శాసన సభ విప్‌తో పాటు తుడా చైర్మన్ పదవి కూడా



అయనకే దక్కింది. తుడా పదవిని అడ్డంపెట్టుకుని చెవిరెడ్డి పెద్ద తతంగమే నడిపారు. తన గ్రామ సమీపంలోని తుమ్మలగుంట చెరువును సగానికిపైగా పూడ్చించి.. తుడా నుంచి 60 కోట్లు పైగా ఖర్చు పెట్టి అత్యాధునిక వాకింగ్ ట్రాక్‌తో పాటు, అనేక విధాలుగా అభివృద్ధి చేసారు. చెరువును పూడుస్తున్నా చెవిరెడ్డి హవా చూస్తూ ఇరిగేషన్ శాఖ వారు నోరెత్తలేకపోయారంటారు. తుడా పరిధిలో ఇష్టా రాజ్యంగా బెంచీల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి, ఆ బల్లలపై తన పేరు వేయించుకుని చెవిరెడ్డి చేసిన ప్రచార అర్భాటం ఇప్పటికీ ప్రజల నోళ్లలో నానుతూనే ఉంది. దానికి తోడు రహదారులకు సైతం వైఎస్‌తో పాటు తన పేరు పెట్టుకున్న ఘనత ఆయనది. తుడా అనేది కేవలం చంద్రగిరి నియోజకవర్గం వరకే అన్నట్లు పాలన సాగించారు. తుడా నిధులతో సొంత సర్వే టీములకు, వ్యక్తిగత సిబ్బందికి జీతాలు ఇప్పించుకున్నారన్న ఆరోపణలున్నాయి. వాటితో పాటు అనేక రకాలుగా తుడా నిధులు దుర్వినియోగం చేశారన్న అభియోగాలున్నాయి.తుడా నిధులతో తుమ్మల గుంట చెరువులో ఏర్పాటు చేసిన పార్క్‌పై ఇప్పటికీ వివాదాలు నడుస్తున్నాయి. పూర్వం చెరువు ఏలాగుందో అలా ఉంచాలని చాలామంది గ్రీన్ ట్రిబ్యునల్‌కువెళ్ళారు. ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్ అదేశాలతో అవిలాల చెరువును యాథావిధిగా ఉంచడానికి టీటీడీ ఇరిగేషన్ శాఖ అందులో ఉన్న నిర్మాణాలు తొలగిస్తోంది. ఇదే పరిస్థితి తుమ్మల గుంట చెరువులో ఏర్పాటు చేసిన పార్క్‌కు కూడా పట్టే కాలం దగ్గరలో ఉందని అంటున్నారుఎన్నికలలో ఎంపీగా ఒంగోలు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు చెవిరెడ్డి. మరో వైపు చంద్రగిరిలో తన కూమారుడు మోహిత్ రెడ్డిని అభ్యర్థిగా రంగంలో దించారు. మోహిత్ భారీ తేడాతో టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పుడు పలు కేసులు, వివాదాలు చెవిరెడ్డిని చుట్టుముడుతున్నాయి. ఓటర్ల జాబితా తయారీలో అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే పులివర్తి నాని ఫిర్యాదుతో సీఐడీ కేసులు పెట్టి విచారిస్తోంది. తుడా నిధుల అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్నది. దాంతో పాటు పోలింగ్ తర్వాత పులివర్తి నానిపై పద్మావతి మహిళా యూనివర్సిటిలో జరిగిన దాడికి సంబంధించి హత్యాయత్నం కేసుల విచారణ సాగుతోంది.వాటితో పాటు తుమ్మలగుంట చెరువులో ఉన్న పార్క్‌ను ఇప్పటి వరకు చెవిరెడ్డి తన సొంత ఆస్తిలా భావిస్తూ వచ్చారు.. ఇప్పుడు దాన్ని తుడా నిర్వహణలో తీసుకోవాలని పై స్థాయిలో నిర్ణయం తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో పావులు కదపడం మొదలు పెట్టారంట. గ్రామంలోని వారందరితో అత్యవసర అత్మీయ సమావేశం ఏర్పాటు చేసి మరీ తాను అందర్నీ బిడ్డల కంటే ఎక్కువగా చూసుకున్నా, తన బిడ్డని ఓడించారంటూ సెంటిమెంట్ పండించే ప్రయత్నం చేశారంట. దాంతో పాటు పార్క్‌ను తుడా నిర్వహిస్తే దారుణంగా మారిపోతుందని దాని కోసం పోరాటం సాగిద్దామని పిలుపు నివ్వడం హాస్యాస్పదంగా మారింది. పార్క్ కట్టిన చెరువు ఇరిగేషన్ శాఖది, అయితే నిధులు తుడావి అయినప్పుడు నిర్వహణ అవి చేయాలి కానీ తన పరిధిలో ఉంచుకోవాలని ప్రయత్నించడంపై విమర్శలు వస్తున్నాయి. మొత్తం మీద సొంత అస్తి కోల్పోతున్నట్లు చెవిరెడ్డి తెగ ఇదై పోతున్నారని అందరూ సెటైర్లు విసురుతున్నారు. పక్కనున్న హాథీరాంజీ మఠం భూములలో గ్రామస్తులు కొంతమంది ఇల్లు కట్టుకున్నప్పుడు వాటిని చెవిరెడ్డి కూల్చి వేయించారు. ఇప్పుడు తన దాకా వచ్చే సరికి నొప్పి తెలుస్తోందని గ్రామస్తులు దెప్పిపొడుస్తున్నారు. మొత్తం మీద చెవిరెడ్డి కన్నీటి ఎపిసోడ్ ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది.

## క్లైమాక్స్ కు చేరిన లడ్డూ కల్తీ కేసు

**హైదరాబాద్ పెన్ పవర్:** లడ్డూ ప్రసాదం కల్తీ కేసు దర్యాప్తులో సిట్ దూకుడు పెంచింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి మరీ దర్యాప్తు చేస్తున్న సంగతితెలిసిందే. సిట్ దర్యాప్తులో భాగంగా నెయ్యి సరఫరాకు తిరుమల తిరుపతి దేవస్థానం టెండర్ దక్కించుకున్న తమిళనాడు రాష్ట్రం దిండుగల్ కు చెందిన ఏఆర్ డైరీ నెయ్యి సరఫరా చేయలేదని తేలింది. మరి ఏం జరిగింది అంటే.. నెయ్యి ని ఉత్తరాఖండ్ రూర్కీలోని బోలేబాబ డైరీ నుంచి కొనుగోలు చేసి తిరుపతి జిల్లా లోని వైష్ణవి డైరీకి తరలించారు. అక్కడ ఏఆర్ డైరీ సీల్ వేసి టీటీడీకి సరఫరా చేశారు. ఈ విషయం దర్యాప్తులో తేలడంతో సిట్ అధికారులు నెల్లూరులోని ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అసలు శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలుత ప్రకటించారు. ఒక సభలో ఆయన జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందని ప్రకటించారు. హిందువులు ఆరాధ్యదైవం అయిన తిరుమల వేంకటేశ్వరస్వామి. ఈ శ్రీవారి దర్శన భాగ్యం అదృష్టంగా భక్తులు భావిస్తారు. అంతే అదృష్టంగా తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని స్వీకరిస్తారు. అందుకే స్వామి వారి లడ్డూ ప్రసాదం భక్తులకు అత్యంత ప్రీతిపాత్రం అయ్యింది. స్వామి వారి దర్శనం లేకపోయినా లడ్డూ ప్రసాదం లభిస్తే స్వామి వారి దయ ఉన్నట్లేనని భావిస్తారు. అలాంటి ప్రసాదం అపవిత్రం చేస్తూ జగన్ హయాంలో లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ అయిందన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సభా ముఖంగా ప్రకటించారు. చంద్రబాబు ప్రకటన అప్పట్లో సంచలనం సృష్టించింది. తెలుగుదశం కూటమి పార్టీలూ, వైసీపీల మధ్య మాటల యుద్ధమే జరిగింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశంపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేసింది.అయితే ఈ కేసులో సిట్ దర్యాప్తుపై సందేహాలు వ్యక్తమౌతూ దాఖలైన పిటిషన్ ను విచారణకు స్వీకరించి.. ప్రత్యేక దర్యాప్తు బృందం సీబీఐ ఆధ్వర్యంలో జరగాల్సిందేనని ఆదేశించిన సుప్రీం కోర్టు కొత్త సిట్ ను ఏర్పాటు చేసింది. ఇప్పుడా ప్రత్యేక సిట్ ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. సిట్ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో 12 మంది పేర్లు ఉన్నాయని చెబుతున్నారు. ఏ1 గా ఏఆర్ డైరీ, ఏ2 గా ఆ సంస్థ ఎండీ రాజు రాజశేఖరన్, ఏ3గా పొమిల్ జైన్, ఏ4గా విపిన్ జైన్, ఏ5 అపూర్వ చవాడాలను చేర్చింది. ఈ ఆరుగురినీ సిట్ పలుమార్లు విచారించింది. సిట్ అరెస్ చేసి పలు దఫాలు విచారణ చేశారు. ఏ6 బోలేబాబ డైరీ, ఏ7 వైష్ణవి డైరీని చేర్చారు. ఏ8 వైష్ణవి డైరీ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షబిల్ కలీముల్లాఖాన్ తో పాటు టీటీడీ ప్రొక్యూర్ మెంట్ ఉద్యోగి, బోలేబాబ సీజీఎం, నెయ్యి ముడిపదార్థాలు సరఫరా చేసే వారిని ఛార్జ్ షీట్ లో పొందుపరిచారు. త్వరలో మరింత మందిని విచారణ చేసే అవకాశం ఉంది.

## వైజాగ్ లో హెూం స్టే

**విశాఖపట్టణం, మే 15, పెన్ పవర్:** విశాఖపట్నం వచ్చే పర్యాటకులకు హెూమ్ స్టే సౌకర్యాన్ని కల్పించాలని అధికారులు నిర్ణయించారు. కనీసం ఒక గది నుంచి ఆరు గదుల వరకూ అన్ని వసతులతో పర్యాటకులకు అందించగలిగేవారు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు.

విశాఖపట్నం వచ్చే పర్యాటకులకు 'ఇంటిలో ఆతిథ్యం' ఇవ్వాలనుకునేవారు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని పర్యాటక శాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఎవరికైనా సొంత ఇల్లు/విల్లా/అపార్టుమెంట్ ఫ్లాట్ ఉండి, వాటిని పర్యాటకులకు రోజువారీ పద్ధతిలో అద్దెకు ఇవ్వడానికి ఆసక్తి ఉంటే పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా పర్యాటక శాఖాధికారిణి జె.మాధవి సూచించారు. పర్యాటకులకు అన్ని ప్రాంతాల్లోను హెూటళ్లలో గదులు లభించవు. అలాగే తినడానికి ఆహారం కూడా దొరకదు. చాలామంది పర్యాటకులు స్థానికంగా లభించే ఆహార పదార్థాలను రుచి చూడాలనుకుంటారు. అక్కడి మనుషులతో మాట్లాడి, సంస్కృతీ సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, దుస్తులు, స్థానిక కళల గురించి తెలుసుకోవాలనుకుంటారు. ఇవన్నీ సాధారణ హెూటళ్లలో లభించవు. అటువంటి అభిరుచి కలిగిన వారికి స్థానిక విధానంలో 'వసతి సౌకర్యాలు' కల్పించడాన్ని 'హెూమ్ స్టే'గా వ్యవహరిస్తున్నారు.కేరళతో పాటు కశ్మీర్, పంజాబ్ వంటి రాష్ట్రాలతో పాటు మలేషియా వంటి దేశాల్లో, గిరిజన ప్రాంతాల్లో ఈ హెూమ్ స్టే బాగా ఆదరణ పొందింది. దీనివల్ల స్థానికులకు కూడా ఉపాధి లభిస్తోంది. వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రచారం పెరుగుతోంది. ప్రభుత్వాలపై ఒత్తిడి తగ్గుతోంది. రాష్ట్రాలకు వచ్చే పర్యాటకులకు అవసమైనన్ని గదులు పర్యాటక, ప్రైవేటు సంస్థలు సమకూర్చలేకపోతున్నాయి. ఈ హెూమ్ స్టే వల్ల పర్యాటకంగా డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో స్థానికులే వారి గృహాలను అందంగా అలంకరించి, వాణిజ్య ధరల కంటే తక్కువకే వసతి కల్పించడం, ఇంట్లో వండిన ఆహార పదార్థాలను ఆప్యాయంగా వడ్డించడం వల్ల పర్యాటకుల సంతృప్తి శాతం పెరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం దీనిని నూతన పర్యాటక పాలసీలో చేర్చింది. కనీసం ఒక గది నుంచి ఆరు గదుల వరకు అన్ని వసతులతో పర్యాటకులకు అందించగలిగేవారు పేర్లు నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ (ఏపీటీఏ) వెబ్‌సైట్‌లో ఎవరికి వారే వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఇతర వివరాలకు 0891-2754716 నంబరులో సంప్రతించాలని జె.మాధవి సూచించారు. కొద్ది రోజులు గడిచాక ఆసక్తి కలిగిన వారిని పిలిచి అవగాహన సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. విధి విధానాలు తెలియజేస్తామని, పర్యాటకులే నేరుగా ఎవరికి ఎక్కడ నచ్చితే అక్కడి హెూమ్ స్టేను ఎంపిక చేసుకుంటారని వివరించారు.

## మహారాజ్ గంజ్ లో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహారాజ్ గంజ్ లో గోల్ మసీదు సమీపంలో ఓ భవనంలో అగ్నిప్రమాదం సంభవించింది. మూడో అంతస్తులో మొదలైన మంటలు ఒక్కసారిగా ఎగసిపడ్డాయి. మూడో అంతస్తులో చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఆరు ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపులోకి తెచ్చారు అగ్నిమాపక సిబ్బంది. కింద ఉన్న షాపు లలోకి మంటలు వ్యాపించకుండా మంటలను ఆర్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రేషన్ బియ్యం పట్టివేత

**కరీంనగర్: పెన్ పవర్:** ధర్మారం మండలం ఎర్రగుట్టపల్లి వద్ద లారీలో అక్రమంగా తరలిస్తున్న 211 క్వింటాళ్ల రేషన్ సన్నబియ్యాన్ని సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టి పేట నుంచి హుజురాబాద్ కు తరలిస్తుండగా పట్టుకున్నారు. లక్షెట్టిపేటకు చెందిన సంపత్, ఉమామహేశ్వర్ పై కేసు నమోదు చేసారు. లారీ తోపాటు రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.

## సంగారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాలు

## పలు చోట్లో ధాన్యం నీటిపాలు

**సంగారెడ్డి: పెన్ పవర్:** ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వాన కురుస్తోంది. రాష్ట్రంలోనే అత్యధిక వర్షపాతం సంగారెడ్డి జిల్లాలో నమోదు అయింది. సంగారెడ్డి జిల్లా కోహిర్ 9.5, పుల్కాల్ 7.5, లక్ష్మి సాగర్ లో 5.5 సెం. మీ వర్షపాతం నమోదుఅయింది. మెదక్ జిల్లా టేక్మాల్ 8.4, లింగంపల్లిలో 3.8 సెం. మీ వాన కురిసింది. భారీ వర్షాలతో ధాన్యం తడిసి ముద్దవుతోంది. జోగిపేట, మెదక్, తూప్రాన్ ప్రాంతంలో ధాన్యం తడిసింది.

## పల్లప్రోలు గ్రామం లో మల్లికార్జున రెడ్డి అనే వ్యక్తి అనుమానస్పద మృతి

**ఆస్తి వివాదంలో తమ్ముడే హత్య చేసి ఉంటారని కుటుంబసభ్యుల అనుమానం**

**నెల్లూరు: పెన్ పవర్:** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పల్లప్రోలు గ్రామం గోపాలపురం లో దారుణం చోటు చేసుకుంది. గ్రామంలోని పోలం వద్ద మల్లికార్జున రెడ్డి అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నారు. సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్ళిన మల్లికార్జున రెడ్డి రాత్రి 8 అయిన ఇంటికి రాకపోవడంతో అతని భార్య వెతుక్కుంటూ పొలం వద్దకు వెళ్ళింది. పొలం వద్ద ఆయన భర్త విగత జీవిగా పడి ఉన్నారు. తలకు బలమైన గాయం తగిలి ఉండడంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్ తో పాటు డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. అన్నదమ్ముల పొలం వివాదమే హత్యకు కారణంగా అనుమానిస్తున్నామని ఇన్చార్జి కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. విచారణ పూర్తయిన వెంటనే వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## వల్లభనేని వంశీకి అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని జైలు నుంచి ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు. శ్వాస తీసుకోవడంతో ఆయన ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని జైలు సిబ్బందికి చెప్పడంతో వెంటనే ఆయన్ను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.వల్లభనేనికి ప్రస్తుతం వైద్యం అందిస్తున్నారు. ఈ విషయం బయటకు తెలియడంతో ఆస్పత్రి వద్దకు వైకాపా వర్గీయులు భారీగా చేరుకున్నారు. వల్లభనేని వంశీ ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు.

## ప్లే ఆఫ్స్‌కు జోస్ బట్లర్ దూరం.. శ్రీలంక విధ్వంసకర బ్యాటర్‌ను రంగంలోకి దించిన గుజరాత్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) యజమాన్యాలకు ఇబ్బందిగా మారాయి. పాక్, భారత్ మధ్య యుద్ధ భయంతో ఐపీఎల్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణగడంతో 2025, మే 17 నుంచి తిరిగి క్యాష్ రిచ్ లీగ్‌ను పునః ప్రారంభిస్తున్నారు. వారం రోజుల పాటు లీగ్ వాయిదా పడటంతో బీసీసీఐ కొత్త షెడ్యూల్ విడుదల చేసింది. అయితే.. ఐపీఎల్ షెడ్యూల్ మారడంతో ఫారెన్ ప్లేయర్స్ తమ జాతీయ జట్లకు సంబంధించి ముందుగానే షెడ్యూల్ ఫిక్స్ కావడంతో ఐపీఎల్‌కు దూరమవుతున్నారు.

ఈ నేపథ్యంలోనే గుజరాత్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌కు అందుబాటులో ఉండటం లేదు. ఈ నెల (మే) 29 నుంచి ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్ల మధ్య వైట్ బాల్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్?కు జోస్ బట్లర్ ఎంపికయ్యాడు. దీంతో అతడు ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌కు దూరం కానున్నాడు. కీలకమైన ప్లే ఆఫ్స్‌కు బట్లర్ దూరం కానుండటంతో అతడి ప్రత్యామ్నాయంపై గుజరాత్ టైటాన్స్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే బట్లర్ స్థానాన్ని శ్రీలంక స్టార్ బ్యాటర్ కుశాల్ మెండిస్‌తో భర్తీ చేసింది జీటీ. కుశాల్ మెండిస్‌తో అగ్రిమెంట్ చేసుకున్నట్లు గురువారం (మే 15) అఫిషియల్‌గా అనౌన్స్ చేసింది. కాగా, ఐపీఎల్ 18 సీజన్లో గుజరాత్ టైటాన్స్ అద్భుతంగా ఆడుతోంది. ఇప్పటి వరకు మొత్తం 11 మ్యాచులు ఆడి అందులో 8 విజయాలు సాధించి దాదాపు ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. గుజరాత్ విజయాల్లో ఆ జట్టు కెప్టెన్ శుభమన్ గిల్, ఓపెనర్ సాయి సుదర్శన్, జోస్ బట్లర్ పాత్ర కీలక పాత్ర పోషించారు. బట్లర్ 71 సగటు, 163 స్ట్రైక్ రేట్?తో 500 పరుగులు చేశాడు. గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండటంలో బట్లర్ పాత్ర కూడా ఉంది. అయితే.. ఐపీఎల్ వాయిదా కారణంగా బట్లర్ కీలకమైన ప్లే ఆఫ్స్ మ్యాచులకు దూరం కానుండటంతో గుజరాత్ టైటాన్స్ కు భారీ ఎదురు దెబ్బనేనని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. బట్లర్ స్థానంలో గుజరాత్ భర్తీ చేసిన మెండిస్ %శ్రూరా%లో క్వెట్టా గ్లాడియేటర్స్ తరపున ఆకట్టుకుంటున్నాడు. మెండిస్ మూడుసార్లు 30ం పరుగులు సాధించాడు. 3/4 స్థానంలో బ్యాటింగ్?కు దిగి చివర్లో మెరుపులు మెరిపిస్తున్నాడు. 14 బంతుల్లో 35లి, 14 బంతుల్లో 28, 22 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఈ నేపథ్యంలో మెండిస్?ను ఎంచుకుంది గుజరాత్ టైటాన్స్. ఇక, మిగిలన ఐపీఎల్ మ్యాచులు బెంగళూరు, జైపూర్, ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూ, అహ్మదాబాద్ మొత్తం ఆరు వేదికల్లో జరగనున్నాయి. మే 29 క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న ఫైనల్ నిర్వహించనున్నారు.

## సూపర్‌బెట్ చెస్ క్లాసిక్స్ టోర్నమెంట్‌లో టాప్‌లోనే ప్రజ్ఞానంద



**హైదరాబాద్ పెన్ పవర్:** బుకారెస్ట్: సూపర్‌బెట్ చెస్ క్లాసిక్స్ టోర్నమెంట్‌లో ఇండియా గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద సత్తా చాటుతున్నాడు. మంగళవారం రాత్రి జరిగిన ఆరో రౌండ్‌లో నల్లపావులతో ఆడిన ప్రజ్ఞా పోలెండ్ ఆటగాడు డుడా జాన్‌తో డ్రా చేసుకున్నాడు. మొత్తం 3.5 పాయింట్లతో మరో ముగ్గురితో కలిసి టాప్‌లో కొనసాగుతున్నాడు. కానీ వరల్డ్ చాంపియన్ డి. గుకేశ్ ఫ్రాన్స్ ఆటగాడు అలీరెజాతో చేతిలో ఓడిపోయాడు. ఎండ్‌గేమ్‌లో ఈ పరాజయంతో గుకేశ్ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో ఐదో స్థానానికి పడిపోయాడు. తెలంగాణకు చెందిన ఎరిగైసి అర్జున్ మూడో స్థానంలోకి వచ్చాడు.

## డబ్ల్యూటీసీ విన్నర్‌కు ఈసారి భారీ ప్రైజ్‌మనీ... గత ఎడిషన్లతో పోలిస్తే డబుల్!

- లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్
- జూన్ 11 నుంచి 15వ తేదీ వరకు మెగా సమరం
- ఫైనల్‌లో నెగ్గిన జట్టుకు రూ. 30.79 కోట్ల ప్రైజ్‌మనీ
- ఓడిన జట్టుకు రూ. 17.96 కోట్లు
- 2023లో విజేతకు రూ. 13.68 కోట్ల ప్రైజ్‌మనీ




**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు చెందిన ప్రైజ్‌మనీని తాజాగా ఐసీసీ ప్రకటించింది. గత టోర్నీలతో పోలిస్తే ఈసారి ప్రైజ్‌మనీని రెండింతలు పెంచేసింది. లండన్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో జూన్ 11వ తేదీ నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే, ఈ ఫైనల్ నెగ్గిన జట్టుకు 3.6 మిలియన్ల డాలర్ల (రూ. 30.79 కోట్లు) ప్రైజ్‌మనీ దక్కనుంది. ఇక ఫైనల్లో ఓడిన జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల (రూ. 17.96 కోట్లు) ప్రైజ్‌మనీ అందుతుంది. కాగా, 2023లో భారత జట్టుపై ఫైనల్లో గెలిచిన ఆస్ట్రేలియాకు 1.6 మిలియన్ల డాలర్ల (రూ. 13.68 కోట్లు) ప్రైజ్‌మనీ దక్కింది. అలాగే రన్నరప్ టీమిండియాకు 8 లక్షల డాలర్లు (రూ. 6.84 కోట్లు) ఇచ్చారు. టెస్టు క్రికెట్ ప్రాముఖ్యతను పెంచే ఉద్దేశంతో ప్రైజ్‌మనీ పెంచినట్లు ఐసీసీ ఓ ప్రకటనలో పేర్కొంది.డబ్ల్యూటీసీ సీజన్ లో ఈసారి దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో నిలిచింది. శ్రీలంక, పాకిస్థాన్‌తో జరిగిన హోం సిరీస్‌లలో సఫారీలు విజయాలు సాధించడం కలిసొచ్చింది. దాంతో 69.44 శాతం పాయింట్లతో టేబుల్‌లో తొలి స్థానం కైవసం చేసుకుంది. ఇక, డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా 67.54 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. 50.00 పాయింట్లతో భారత్ మూడో స్థానానికి పరిమితమైంది.

ఇక, లార్డ్స్‌లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకుంటే అదో మరుపురాని అనుభూతిగా మిగిలిపోతుందని ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అన్నాడు. రెండేళ్లుగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరడానికి తాము చాలా శ్రమించామని, తమ శ్రమకు ఫలితం దక్కిందని పేర్కొన్నాడు. అటు దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా మాట్లాడుతూ... డబ్ల్యూటీసీ ద్వారా టెస్ట్ క్రికెట్‌కు ప్రాముఖ్యత పెరుగుతుందని తెలిపాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ద్వారా లాంగ్ ఫార్మాట్‌కు ఆదరణ దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. డబ్ల్యూటీసీ మెగా ఫైనల్‌కి లార్డ్స్ సరైన వేదిక అని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియాపై అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తామన్నాడు.

# ప్రేమలు బ్యూటీ రేటు అదరగొడుతుందిగా!

ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రతీ వారం స్టార్లు మారుతూ ఉంటారు. ఒక వారం ఒకరు విజేతగా నిలిచి స్టార్ అయితే, మరోవారం ఇంకొకరు స్టార్ అవుతాయి. అందుకే ఇండస్ట్రీలో ఎవరెప్పుడు క్లిక్ అవుతారో, ఎవరికెప్పుడు ఎలాంటి స్టార్‌డమ్ వస్తుందో ఎవరూ చెప్పలేరు. కొంతమంది ఎన్నేళ్లు కష్టపడినా క్లిక్ అవకపోతే, మరికొందరికి మాత్రం ఫేమ్ వచ్చి రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోతుంటారు. ప్రేమలు సినిమాలో నటించిన మమిత బైజు కు కూడా ఇలాంటి అదృష్టమే పట్టుకుంది. ప్రేమలు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయిన మమిత ప్రస్తుతం తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటిస్తోంది. వరుసపెట్టి సినిమాలు చేస్తున్న అమ్మడు, క్రేజ్ ఉన్నప్పుడే క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతో తన రెమ్యూనరేషన్ ను కూడా బాగా పెంచిందని వార్తలు వినిపిస్తున్నాయి.మలయాళ ఇండస్ట్రీలో ముందుగా ఎన్నో సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిన మమితకు ప్రేమలు సినిమా మంచి క్రేజ్ ను తెచ్చిపెట్టింది. ఆ సినిమా వల్లే అమ్మడికి పలు భాషల్లో అవకాశాలొస్తున్నాయి. ప్రస్తుతం మమిత టాలీవుడ్ లోని అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న డ్యూడ్ సినిమాతో పాటూ దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న జననాయగన్ లో కూడా నటిస్తోంది.ఇంతకుముందు ఒక్కో సినిమాకు రూ. 50 లక్షలు లోపే ఛార్జ్ చేసిన మమిత, ఇప్పుడు డ్యూడ్ కోసం రూ.75 లక్షలు తీసుకుంటుందట. విజయ్ తో చేస్తున్న జననాయగన్ సినిమాకైతే ఏకంగా మమిత రూ. 1 కోటి ఛార్జ్ చేస్తుందని సమాచారం. ఈ రెండూ సినిమాలూ మంచి టాక్ తెచ్చుకుని హిట్ గా నిలిస్తే మమిత క్రేజ్ మరింత పెరగడం ఖాయం. అప్పుడు ఈ రెమ్యూనరేషన్ ను మమిత ఇంకా పెంచే అవకాశాలున్నాయి.

కుశిత కల్లపు క్యూట్‌నెస్‌ని వెదజల్లుతుంది





సంజీదా షేక్ తన తాజా ఫ్యాషన్ షూట్‌లో చాలా అందంగా ఉంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com